Reg. No. 1118.

Founder: K. NAGESWARA RAO.

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా

Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. ★ ANDHRA PATRIKA, MADRAS, SATURDAY, 6-6-42 ★ No. 67

315377

జపానుకు రూజ్వెల్టు అధ్యక్షుని హెచ్చరిక

చైనాయుద్ధంలో విషవాయువు నుపయోగిస్తే ప్రతీకారం

అమెరికా నిశ్చయానికి బ్రిటనుతో డ్వాటు

చైనాకు మిత్రమండలి సహాయము

వేసంగిలో విషవాయు యుద్ధం జరుగునా?

వాషింగ్టను, జూన్ 5:—

"చైనాలో యికముందుగూడా యిదేవిధంగా జపాను విషవాయువు నుపయోగించేటట్లయితే అమెరికా యేమాత్రం ఊరుకోదు. అంతకు యిబ్బడి ముబ్బడిగా ప్రతీకారం చేసితీరుతుంది" అని నేడు రూజ్వెల్టు అధ్యక్షుడు జపానును హెచ్చరిస్తూ ఒకప్రకటన చేసిరి.

రూజ్వెల్టుగారు పత్రికా ప్రతినిధుల సమావేశంలో చేసిన ప్రకటనలో యిట్లు ఉన్నది:—

"జపానుసాయుధసేనలు చైనాలో అనేక ప్రాంతాలలో దుర్భర విషవాయువును ప్రయోగిస్తున్నట్లు అమెరికాప్రభుత్వంవారికి రూఢియైన వార్తలు వస్తున్నవి. ఈవిధంగా జపాను చైనామీదగాని, మిత్రమండలి దేశాలలో వేనిమీదగాని అమానుషకృత్యాలను చేస్తుండేటట్లయితే యీ చర్యలన్నీ అమెరికామీద జరిపినట్లే ఆప్రభుత్వం భావించి తత్ప్రతీకారంగా ఆ విషవాయువునే సంపూర్ణంగా ఉపయోగించి తీరుతారని నేను ఆశపడలేకుండా చెప్పుతున్నాను. ఈప్రాయశ్చిత్తం చేయటానికి మేము సిద్ధంగా ఉంటాము. ఇకమీద బాధ్యతంతా జపానుమీదనే ఉంటుంది.

అమెరికాసంసిద్ధత

ఇప్పుడు రూజ్వెల్టు అధ్యక్షుడుచేసిన హెచ్చరికచూస్తే చర్చిలు ప్రధాని మే 10వ తేదిని జర్మనీకిచేసిన హెచ్చరిక జ్ఞాపకం వస్తున్నది. నాజీలు రష్యా యుద్ధరంగంలో విషవాయుప్రయోగం చేసేట్లయితే బ్రిటను తమవిమానాల్లో విషవాయువునుపంపి జర్మనీ అంతటా వెదజిమ్మివేస్తుందని ప్రధానమంత్రి అప్పుడు హెచ్చరిక చేసారు. జపాను సైన్యాలు చైనాలో విషవాయువు నుపయోగిస్తూఉంటే అమెరికా సర్వనాశన ప్రతీకారం చేసితీరుతుందని రూజ్వెల్టు అధ్యక్షుడు జపానుకు తెలియబరిచిరి. అమెరికా రసాయనిక శాస్త్రనిపుణులు యుద్ధంలో యిటువంటి సమయంలో పనిచేయటానికి తగ్గపరికరాలను సిద్ధం చేసేఉన్నారు.

చైనాలో జపానువారు విషవాయువు నుపయోగిస్తున్నట్లు అనేకనిదర్శనాలు అమెరికా ప్రభుత్వానికి తెలిసినట్లు రూజ్వెల్టుగారు గట్టిగా చెప్పిరి. యూరోపులోగూడా నాజీలు విషవాయువును ప్రయోగిస్తున్నట్లు తెలిసింది గాని రూఢివార్తరాలేదు. ఇవ్వాళ చేసిన హెచ్చరిక జపానుకు మాత్రమే. ఈ విషయంలో అక్సిసుమీద గూడా యిదే విధంగా ప్రవర్తిస్తారా అని అడిగితే రూజ్వెల్టుగారు సమాధానం చెప్పలేదు. జర్మనీమీద విషవాయుప్రయోగ ప్రతీకారం చేయటంలో బ్రిటనుకు అమెరికా తోడ్పడ దనటానికి యేమాత్రం ఆధారాశంలేదు. రూజ్వెల్టు అధ్యక్షుడు దీనుకోదలచిన చర్యనుబట్టి చూస్తే అమెరికా చైనా యుద్ధాన్ని తనదిగానే యేవిధంగా భావిస్తున్నదో, అక్సిసుమీద పోరాటంలో యేవిధంగా మిత్రమండలి అంతా యేకంగా ఉందో స్పష్టమవుతుంది.

వేసంగి ఆలోచనలు

చర్చిలుప్రధాని హిట్లరును హెచ్చరించటం ఆవెంటనే రూజ్వెల్టుఅధ్యక్షుడు జపానును గట్టిగా హెచ్చరించటం చూస్తే యుద్ధంలో దిగిన దేశాలన్నీగూడా యీ వేసంగిలో విషవాయుప్రయోగానికి దిగుతారా అని అనుకోవలసివస్తున్నది.

జర్మను ఖైదీలు

రాష్ట్రపునగరం వశమయిన పిదప మాస్కో ప్రాంతాల జర్మను సైనికులనేకులు ఖైదులయిరి. చేతికి తొడుగులు లేక, చలికి మఫ్లర్లు కట్టుకొని బాధపడుచున్న వీరికి తగిన దుస్తులను హిట్లరు యివ్వలేదు.

మిడ్వేదాడులలో అనేక శత్రువిమాన నాశనము

జపానుయుద్ధనావకు, విమానవాహకనావకు దెబ్బ

శత్రు ఉద్దేశములగురించి ఊహలు

న్యూయార్కు, జూన్ 5:—

మిడ్వేలంకపై జపానువారి దాడిగురించి ఆడ్మిరల్‌నిమిట్సు ఇట్లు ప్రకటించెను:—

గురువారం ఉదయం 6-35 ఘంటలకు, జపాను విమానవాహకనావను స్థావరముగా గల శత్రువిమానములు మిడ్వేలంకపై తీవ్రంగా దాడి జరిపినవి. స్థానికరక్షకులు, అన్నివర్గములవారు కలిసి, ఆ దాడినితిరుగగొట్టిరి. దాడివిమానములు అనేకములు బలిగోనబడెను. వస్తునష్టం, భవననష్టం చాలా స్వల్పమని తెలియుచున్నది. సర్వీసు మనుష్యులెవరికిని దెబ్బతగిలిన వార్తరాలేదు. జపానువారి విమానవాహక నావలతోకూడ యుద్ధనావలు, క్రూయిజర్లు వచ్చినవి. అందులో ఒక యుద్ధనావ, ఒక విమానవాహకనావ నిశ్చయంగా పాడయినవి. ఇతర నావలకుకూడ దెబ్బతగిలినదని నమ్ముచున్నారు, శత్రువుపై మన దాడులు జరుగుచున్నవి.

మిడ్వేలంకపై ఇది ఆరవదాడి; అతి తీవ్రమైనది.

శత్రుచర్య ఉగ్రము కాగలదు

పసిఫిక్‌లో అమెరికా ప్రాంతంపైన శత్రుచర్య ఇంకా ఉగ్రము కాగలదని మిడ్వేలంకపై తొలిదాడి సూచించుచున్నదని యునైటెడుస్టేట్సు నౌకా వ్యవహారనిపుణుల అభిప్రాయము. దేశీయ సముద్రములకు తూర్పుగా అమెరికను యుద్ధనావలున్నట్లు తెలుపుట ఇదేతొలిసారి. జపానువారి నౌకాదళములో పెద్దభాగము ఇందులో పాల్గొనుచున్నదేమో తెలియదు. కాని యోకహామాకు 2 వేల మైళ్ల దూరమున అంతపెద్ద నౌకాబలముండుటవల్ల పసిఫిక్‌లో అమెరికను బలమును తగ్గించవలెననిన్ని, అమెరికా పశ్చిమతీరాలకు యుద్ధం వ్యాపింపజేయవలెననిన్ని జపానువారు పట్టుదలగా నున్నట్లు తెలియగలదని పరిశీలకులు అంగీకరిస్తున్నారు.

శత్రు ఉద్దేశములు

జపానువారు మిడ్వే, అలాస్కాపై జరిపిన దాడులు చాలా జాగ్రత్తగా దాచిపెట్టిన ఒక పన్నాగములో భాగముగా ఉన్నవి. వాటిని ఈక్రింది ఉద్దేశాలతో జరిపియుండవచ్చును, అని నౌకానిపుణుల అభిప్రాయపడుచున్నారు.

(1) పైలీరియూమీద దాడికి ప్రాతిపదికగా అలాస్కాలోని అమెరికను స్థావరములను నాశనముచేయుట.

(2) హవాయి, పెనామా, లేక, అమెరికను పడమటితీరాలపై దాడిజరుపుటకుగాను మిడ్వే, అలాస్కాలోని అమెరికను విమానబలమును నాశనంచేసి దారివీర్పరచుకొనుట

(3) అమెరికను బలములను ఉత్తర పసిఫిక్‌కు మార్చునట్లుచేసి నైఋతి పసిఫిక్‌కు సస్థయిమార్గములో ఛేదింపయత్నించుట.

(4) జపాను దేశముపైన జపానునౌకలపై దాడులు జరుగుచున్న స్థావరములను పూర్తిగా పడగొట్ట యత్నించుట.

అమెరికా సర్వనాశనము

జపానుకు హెచ్చరిక

చైనాలో విషవాయువు నుపయోగిస్తే ప్రతీకారం

వాషింగ్టను, జూన్ 5:—

"చైనాలో యికముందుగూడా యిదేవిధంగా జపాను విషవాయువు నుపయోగించేటట్లయితే అమెరికా యేమాత్రం ఊరుకోదు. అంతకు యిబ్బడి ముబ్బడిగా ప్రతీకారం చేసితీరుతుంది" అని నేడు రూజ్వెల్టు అధ్యక్షుడు జపానును హెచ్చరిస్తూ ఒకప్రకటన చేసిరి.

రూజ్వెల్టుగారు పత్రికా ప్రతినిధుల సమావేశంలో చేసిన ప్రకటనలో యిట్లు ఉన్నది:—

"జపానుసాయుధసేనలు చైనాలో అనేక ప్రాంతాలలో దుర్భర విషవాయువును ప్రయోగిస్తున్నట్లు అమెరికాప్రభుత్వంవారికి రూఢియైన వార్తలు వస్తున్నవి. ఈవిధంగా జపాను చైనామీదగాని, మిత్రమండలి దేశాలలో వేనిమీదగాని అమానుషకృత్యాలను చేస్తుండేటట్లయితే యీ చర్యలన్నీ అమెరికామీద జరిపినట్లే ఆప్రభుత్వం భావించి తత్ప్రతీకారంగా ఆ విషవాయువునే సంపూర్ణంగా ఉపయోగించి తీరుతారని నేను ఆశపడలేకుండా చెప్పుతున్నాను. ఈప్రాయశ్చిత్తం చేయటానికి మేము సిద్ధంగా ఉంటాము. ఇకమీద బాధ్యతంతా జపానుమీదనే ఉంటుంది.

అమెరికాసంసిద్ధత

ఇప్పుడు రూజ్వెల్టు అధ్యక్షుడుచేసిన హెచ్చరికచూస్తే చర్చిలు ప్రధాని మే 10వ తేదిని జర్మనీకిచేసిన హెచ్చరిక జ్ఞాపకం వస్తున్నది. నాజీలు రష్యా యుద్ధరంగంలో విషవాయుప్రయోగం చేసేట్లయితే బ్రిటను తమవిమానాల్లో విషవాయువునుపంపి జర్మనీ అంతటా వెదజిమ్మివేస్తుందని ప్రధానమంత్రి అప్పుడు హెచ్చరిక చేసారు. జపాను సైన్యాలు చైనాలో విషవాయువు నుపయోగిస్తూఉంటే అమెరికా సర్వనాశన ప్రతీకారం చేసితీరుతుందని రూజ్వెల్టు అధ్యక్షుడు జపానుకు తెలియబరిచిరి. అమెరికా రసాయనిక శాస్త్రనిపుణులు యుద్ధంలో యిటువంటి సమయంలో పనిచేయటానికి తగ్గపరికరాలను సిద్ధం చేసేఉన్నారు.

చైనాలో జపానువారు విషవాయువు నుపయోగిస్తున్నట్లు అనేకనిదర్శనాలు అమెరికా ప్రభుత్వానికి తెలిసినట్లు రూజ్వెల్టుగారు గట్టిగా చెప్పిరి. యూరోపులోగూడా నాజీలు విషవాయువును ప్రయోగిస్తున్నట్లు తెలిసింది గాని రూఢివార్తరాలేదు. ఇవ్వాళ చేసిన హెచ్చరిక జపానుకు మాత్రమే. ఈ విషయంలో అక్సిసుమీద గూడా యిదే విధంగా ప్రవర్తిస్తారా అని అడిగితే రూజ్వెల్టుగారు సమాధానం చెప్పలేదు. జర్మనీమీద విషవాయుప్రయోగ ప్రతీకారం చేయటంలో బ్రిటనుకు అమెరికా తోడ్పడ దనటానికి యేమాత్రం ఆధారాశంలేదు. రూజ్వెల్టు అధ్యక్షుడు దీనుకోదలచిన చర్యనుబట్టి చూస్తే అమెరికా చైనా యుద్ధాన్ని తనదిగానే యేవిధంగా భావిస్తున్నదో, అక్సిసుమీద పోరాటంలో యేవిధంగా మిత్రమండలి అంతా యేకంగా ఉందో స్పష్టమవుతుంది.

వేసంగి ఆలోచనలు

చర్చిలుప్రధాని హిట్లరును హెచ్చరించటం ఆవెంటనే రూజ్వెల్టుఅధ్యక్షుడు జపానును గట్టిగా హెచ్చరించటం చూస్తే యుద్ధంలో దిగిన దేశాలన్నీగూడా యీ వేసంగిలో విషవాయుప్రయోగానికి దిగుతారా అని అనుకోవలసివస్తున్నది.

డీగో స్వారెజుపై శత్రుజలాంతర్గామి దాడి

బ్రిటిషు నావలకు కష్టం కలుగలేదు

జపానువారు మడగాస్కరులో అనేకమంది లేరట

లండను, జూన్ 5:—

అడ్మిరాల్టీవారిట్లు ప్రకటించిరి:—

మే 30 న డీగోస్వారెజు (మెడగాస్కరులో) పైన శత్రు జలాంతర్గామిదాడి జరిగిన దని అడ్మిరాల్టీవారు తెలుపుచున్నారు. క్విక్ ఎలిజబెత్ రకం యుద్ధనావను, ఆరెథూసారకం హాయిజరును పాడుచేసినట్లు జపానువారు చెప్పినమాట అబద్ధము. రాజుగారి నావలకు ఏమీ నష్టంకలుగలేదు. శత్రువు ఇకముందు ఇలాంటి చర్యలు జరుపుటకు సహాయంగా ఉండగలదు. కాబట్టి ఈచర్య వివరములగురించి శత్రువు ఎట్టిబోగట్టా ఇవ్వదలచుటలేదు."

మేజర్ జనరల్ స్టర్జెస్‌కు గౌరవము

మెడగాస్కరులో డీగో స్వారెజ్ ప్రాంతమున అన్ని బ్రిటిషు సైన్యనౌకా బలములకిప్పుడు నాయకుడుగనున్న మేజర్ జెనరలు స్టర్జెస్‌ను రాజుగారి రాయల్ మెరైన్ ఎయిడికాంగ నియమించినారు. డీగోస్వారెజుపైనదూకిన సేనలకు నాయకుడుగ నుండుటే గాక, మొదట ఐస్లండుకు వెళ్లిన బ్రౌకాయుద్ధంలో గాయపడియుండెను.

మెడగాస్కరులో అనేకమంది జపానువారు లేరట

పోర్టులూయీ, (మారిషస్) జూన్ 5:—

మెడగాస్కరులో అనేకమంది జపానువారున్నారనే వార్తలు నిజముకావని మెడగాస్కరులోని విచీసర్వసేనాని గట్టిగా తెలుపుచు ప్రకటనచేసినాడు. కాని డీగోస్వారెజుదగ్గర బ్రిటిషు పహరావారు ఇద్దరు జపాను నౌకాదళోద్యోగులను కాల్చివేసిరని బ్రిటిషువారుచేసినప్రకటనను అతడు కాదనలేదు.

రంగూను రేవుపై దాడి

—(1)—

శత్రునావలపై అమెరికను బాంబర్ల దెబ్బ

జపానుసేనలు కొన్ని హెూమలిన్‌వద్దకు చేరినవి

బర్మాలో సైనికపరిపాలన స్థాపన

న్యూఢిల్లీ, జూన్ 6:—

యునైటెడ్ స్టేట్సు ఆర్మీ ఏర్ ఫోర్సారి అధికార ప్రకటన:—

ఈఫోర్సుకు చెందిన బరువు బాంబర్లు కెప్టన్ హార్ప్ నాయకత్వమున జూన్ 4 న రంగూన్ డాకులను బాంబుచేసినవి. శత్రు నావలపైన కూడా దెబ్బతీసినవి. కాని, వాతావరణ స్థితిగతులు అననుకూలంగా ఉన్నందున, ఫలితములు పైటల్లు గమనింపలేదు. ఈ అమెరికను బాంబర్లను 12 జపానీయ ఫైటర్లు ఎదిరించినవి. అందులో 2 నిశ్చయంగా కూల్చబడినవి. మరొకటి బహుశా నాశనమై యుండును. తీవ్రముగా నిమూనష్టశతఘ్నులు పేల్చుచుండగా ఆ అగ్నిమధ్యనుండి దారిచేసుకొని అమెరికను బాంబర్లు వెళ్లినవి. ఒక బాంబరు స్వస్థానానికి తిరిగిరాలేదు.

హెూమలిన్‌వద్ద జపానుసేనచేరుట

న్యూఢిల్లీ, జూన్ 5:—

చిండ్విను నదికి తూర్పుగా, సరిహద్దుకు 20 మైళ్ళదూరమునను, హెూమలిన్‌వద్ద కొన్ని జపానుసేనలు చేరుటతప్ప, బర్మానుండి మరేమీ ముఖ్యమైన సంగతులు తెలియలేదు. సరిహద్దు ఇంఫాల్‌కు 45 మైళ్ల దూరమున నున్నది. అనగా జపానుసేన ఇంఫాల్‌కు 65 మైళ్ల దూరమునన్నది. హెూమలిన్‌వద్దనున్న జపానుసైన్యసంఖ్యను బట్టిగాని, వాటివిశ్వాసము బట్టిగాని, దాడి జరుపునుద్దేశము కనుపించుట లేదని తెలుపుచున్నారు. ఇంతవరకు పరిహద్దువద్ద మిత్రమండలిబలములు, శత్రువుతలపడినవార్తరాలేదు. చిండ్వినునదిమీదనున్న జపానునౌదీ పడవలపై బ్రిటిషు విమానములు దాడివల్ల ఆనది అతిప్రమాదకరమై శత్రునౌదీ పడవలు ఇంచుమించు అక్కడ లేకుండ పోయినవి.

బర్మాలో సైనిక పరిపాలన స్థాపన

బర్లిన్, జూన్ 5:—

జపానువారు, బర్మాలో సైనికపరిపాలన స్థాపించినారని టోకియోనుండి జర్మనువార్తాసంస్థ తెలుపుచున్నది. మిలిటరీలో కలిసినవి చేయునట్టి కేంద్ర పరిపాలనాసంస్థను బర్మాలోని జపాను సేనానాయకుడు స్థాపించనున్నాడు.

బ్రూక్ ఎలెక్ట్రిక్ మోటారులు



స్లయిప్రింగ్

గమనింపదగిన విశేషాంశములు:

యంత్రములోని వివిధభాగములు, విద్యుచ్ఛక్తి పరికరములు చాల బలిష్ఠమైనవి. జయనోమో సంతృప్తికరముగా పనిచేయును. ఫ్రిక్షన్ ఉండదు. మెకానికల్ షాక్ ఎదుర్కొనుశక్తి ఉండును.

చాల నమ్మకముగ పనిచేయును—ఎక్కువగ వాడుకలో ఉన్నవి.

ఇంకా ముఖ్యాంశములు:—

ఈ మోటారుల ఖరీదు చాల సరసముగా నున్నవి. రిజర్వుపవరు ఎక్కువగా ఉండును. తక్కువ ఖర్చుతో ఎక్కువకాలము పనిచేయుటకు అనుకూలించురీతిగా ఇవి తయారుచేయబడినవి.

ఎక్కువ సమర్థతతో పనిచేయుచు విద్యుచ్ఛక్తికను ఖర్చును తగ్గించుచున్నందున పిటి ఖరీదును ఇవే సంపాదించుకొనినట్లుండును.

సైజులు: ¼ హెచ్. పి. మొదలు 200 హెచ్. పి.

ఒకటి, రెండు, మూడు ఆకారములు.

సోలు ఏజంట్లు:

మార్షల్ సన్సు & కంపెనీ (ఇండియా) లిమిటెడ్.

MARSHALL SONS & CO., (INDIA) LTD.

మెకానికల్ మరియు ఎలెక్ట్రిక్ ఇంజనీర్లు,

మార్షల్ బిల్డింగు : : మదరాసు

భారతీయుల యుద్ధజిగీష

సర్ గిరిజాశంకరు ప్రశంస

అలహాబాదు తీర్మాన సంశయ విచ్ఛేదం

అమెరికా సహాయావశ్యకత

పసడేనా (కాలిఫోర్నియా) జూను 5:—

అమెరికాలో ఇండియాదౌరతనమువారి యేజెంటు జెనరలుగావున్న సర్ గిరిజాశంకరవాజపేయిగారు నేడు అమెరికా సంయుక్తరాష్ట్రాలలో కాలిఫోర్నియాలో పసడేనాలో టెక్నాలజీ ఇన్‌స్టిట్యూటులో ఉపన్యసిస్తూ యీలాగు చెప్పారు.

భారతీయులు యిప్పుడు శత్రుజేతలవారితో యుద్ధం చేస్తూవున్నారు. ఇటువైని కూడా యుద్ధంచేస్తారు. "భారతీయులు జపానువారి పట్ల అహింసతోకూడిన సహాయనిరాకరణ పద్ధతి నవలంబించవలెను." అనే తీర్మానము అలహాబాదులో యిటీవలజరిగిన భారత కాంగ్రెసు సంఘసభలో ఆమోదించబడిన భారతీయులు ఆయుధములను ధరించి శత్రువులతో పోరాడలేమో అన్న సంశయము అమెరికా మొదలైన దేశాలలో చాలామందికి కలిగింది. భారతీయులు భారతదేశరక్షణముకొరకు మాత్రమే కాకుండా చీనా దేశరక్షణమునకు మిత్రముగా డాశత్రువులతో అతితీవ్రముగా పోరాడక తప్పదు. భారతీయులు శత్రువులతో సలుపుతూవున్న యుద్ధమునుగురించి భావిచరిత్రలో వ్రాయబడే ప్రశంసావాక్యములు వాటిలో శాశ్వతముగా వుండగలవు. చీనా ఇండియా దేశముల ప్రజలు శత్రువులతో మిక్కిలితీవ్రముగా పోరాడగలుగుటకు ముఖ్యముగా కావలసిన ఆయుధసామగ్రుల నన్నిటిని అమెరికా దేశమువారు వెంటనే ఆదేశాలకు పంపవలెను. ఆదేశాలకు చాలా విమానాలను కూడా పంపవలెను. ఈ రెండు దేశాలలోను కూడా జనసంఖ్య చాలా అధికముగానే వున్నది గాని ఆయుధపరికరాలు లేవు. ఈరెండు దేశాలవారున్నూ వీటికొరకు అమెరికావారిమీద ఆధారపడివున్నారు.

యూక్రేనులో రష్యను విజయము

జర్మను సేనను భేదించుట

బ్రియాన్స్కువద్ద జర్మనుపురోగమనమున కాటంకము

మాస్కో, జూన్ 6:—

యూక్రేనులో (బహుశః ఖార్కోవురంగంలో) జర్మనుసేనలను ఒకచోట భేదించి రష్యనులు ముందుకుపోగలిగినట్లు రష్యను ప్రకటన తెలుపుచున్నది.

ఆప్రకటనలో ఇంకను ఇట్లు కలదు:—

"యూక్రేనులో ఒకచోట 400 మంది జర్మనుసైనికులు సైనికాధికారులు మృతిపొందిరి. ఒక విమానాశ్రయముపై దాడి వెడలి దానిలోనున్న 60 జర్మనువిమానములలో నలుబదింటిని ధ్వంసముచేసితిమి. మా విమానములు రెండుమాత్రమే నష్టమయ్యెను.

కాలినినురంగం

కాలినినురంగములో చాటుమాటుయుద్ధము జరుపుచున్న రష్యనులు విందుకుడుచుచున్న 300 మంది జర్మనుసైనికులపై ఆకస్మికముగా పడి వారిలో చాలామందిని చంపివేసిరి. జర్మను కాల్బలదళముల దాడి ఒకటి మరలింపబడినది.

లెనిన్గ్రాదురంగం

లెనిన్‌గ్రాదు రంగంలో ఒక ముఖ్యమైన చోటనుండి జర్మనులు తరిమివేయబడిరి. రష్యను లచ్చట స్థిరపడిరి.

బ్రియాన్స్కు రంగం

కాలినినురంగం మాస్కోకు ఉత్తరమున నున్నది. మాస్కోకు నైరృతిదిక్కుననున్న బ్రియాన్స్కు రంగంలో రష్యనుసేనలలో సందుచేసికొని చొచ్చుకొనిపోవుటకు జర్మనులు చేసినప్రయత్నము విఫలమైనది"

జర్మను ప్రకటన

బర్లిను, జూన్ 6:—

క్రొన్‌స్టాటు సముద్రములోనున్న రష్యను నావలపై కోస్తానుండి ఫిరంగిగుండ్లు ప్రేల్చినట్లు జర్మను ప్రకటనలోకలదు.

మాల్టాదగ్గర నావ మునుగుట

మాల్టా, జూన్ 6:—

మాల్టాలేవులో మంగళవారం ఒక బ్రిటిషునావ జర్మను విమానదాడిల్ల మండిపోయినది"

బ్రిటిషు కాన్వాయిపై వ్యర్థ దాడియత్నము

లిస్బను, జూను 6:—

నిన్న (శుక్రవారం) లిస్బనుప్రాంతమున పోర్చుగల్ దేశీయసముద్రప్రాంతమునకు ఆవల ఒక జర్మనుబాంబరు ఒక బ్రిటిషు కాన్వాయిపై దెబ్బతీయ యత్నించగా, అయిదునిమిషములసేపు దారుణమైనయుద్ధం జరిగింది. కాన్వాయికిగాని, దానిని రక్షించుచుండిన నావలకుగాని దెబ్బతగలలేదు.

వెరల్ హార్బరుపై దాడి జరుగలేదు

వాషింగ్టను, జూన్ 5:—

జపానువారు పెరల్ హార్బరుపై మరొక దాడి జరిపిరని జర్మనులు తెలిపినవార్త నిజంకాదని ఇవాళ (శుక్రవారం) యునైటెడు స్టేట్సు నౌకాదళ ప్రతినిధి గట్టిగా చెప్పెను. "మాకు హనులూలూతో నేరుగా వార్తాసంబంధములున్నవి. అక్కడ ఇంతవరకు, యిప్పుడును అంతా ప్రశాంతంగానున్నది", అని అతడు చెప్పెను.

పెరల్ హార్బరుపై దాడి జరుగుచున్నదని జర్మను రేడియో చెప్పినట్లు ప్రతినిధుల సభలో సభ్యుడు మెకార్మాక్ చెప్పినమీదట పై ప్రకటన చేయబడినది.

రేడియో స్టేషనులమూత

సాన్‌ఫ్రాన్సిస్కో, జూను 5:—

కెనడానుండి మెక్సికోవరకు పసిఫిక్ కోస్తా పొడుగున గల రేడియో స్టేషనులన్నీ సైన్యాధికారుల ఆజ్ఞ ప్రకారము ముందు జాగ్రత్తకుగాను గురువారం రాత్రి మూసివేయబడినవి.

బ్రిటిషు కొలంబియాలో రేడియో స్టేషను కూడ గురువారంరాత్రి ముందు జాగ్రత్తకుగాను మూసివేయబడినది. విక్టోరియానుండి వార్తలు వచ్చినది.

చీనావారి పౌరుషము

—(*)—

లండన్ టైమ్సు ప్రశంస

లండను, జూన్ 5:—

5 సంవత్సరముల నుండి గావించుచున్న పోరాటములో చీనావారు చూపుచున్న ధైర్యసాహసములను ప్రశంసించుచు లండన్ టైమ్సుపత్రిక యిట్లు వ్రాయుచున్నది:—

ఈ 5 ఏండ్లనుండియు జపానువారే విజయించినను, చీనావారి నిర్వక్రపరాక్రమము మాత్రము మొక్కబోకుండ నిలచియున్నది. చీనావారి ఆత్మశక్తిని మాత్రము జపానువారు జయింపలేక పోయిరి. అది అజేయము. ఐనను, చీనావారికి సహాయము అత్యవసరముగా కావలసియున్నది. చీనావారికి యిచ్చివరలో సహాయము జరిగియుండెను. ఇంకమీద గూడ నిట్టి సహాయము జరుగుననుటకు వాషింగ్టను ఒడంబడికయే నిదర్శనము. భారతదేశములో ఆయత్తము చేయబడుచున్న బలీయమగు సేన గూడ యిట్టి సహాయమిక ముందు జరుగుననుటకు నిదర్శనముగా నున్నది. భారతదేశ సేనలు బర్మాను మరలజయించుటకును, తమ మిత్రమండలిలో చేరి, దురాక్రమణలను ప్రతిఘటించుచున్న చీనావారికి స్వాతంత్ర్యము చేకూర్చుటకును వినియోగపడును. చీనావారు స్వాతంత్ర్యము, ఐకమత్యము చేకూరుచో పూర్వమువలె యికముందుగూడ చీనా ప్రపంచవ్యవహారములలో చాలముఖ్యస్థానము వహింపగలదు. చీనా యంతటిపైనను చీనావారు అధికారము కలిగింతుమని యిప్పుడు మనము వాగ్దానముచేసినప్పటికి ఈపని ముందుగాని నెరవేరదు."

నోటీసులు

చిత్తూరు డి॥ ముం॥ కోర్టులో
E. P No. 87 of 1942
S C. No 860 of 1935

మనుపుదారు:—మరణించిన బాలకృష్ణ మొదలికి వార్సు నీలకంఠ మొదలి.

రెస్పాండెంటు:-ఆస్తిని మునిస్వామిశెట్టి

మరణించిన బాలకృష్ణ మొదలికి నీలకంఠ మొదలిని వార్సుదారుగా చేర్చి పై డిక్రీని అమలు జరిపించుటకు ఉత్తరువు నియ్యవలెనని కోరుచు మనువు దాఖల్ చేయబడి యున్నందున సదరు మనువు 28-6-42 తేదీకి విచారణకై వాయిదా వేయబడి యున్నది

ఆ దినము 10 ఘంటలకు నీవు హాజరు కానియెడల పరోక్షములో తీర్మానించ బడునని తెలియచేయడమైనది.

చిత్తూరు 5-6-42 } P. V. శ్రీనివాసాచారి, మనుపుదారు అడ్వొకేటు.

అనంతపురం డి॥ ముం॥ కోర్టులో
O. S. 81/42

వాది:—సి. యస్. సుబ్బరావు, అనంతపురం.

ప్రతివాది:—తలమర్ల హుసేన్ ఖాన్, కదిరి.

పై వాది తనకు నీనుండి రావలసిన బాకీనిమిత్తం దావా దాఖలు చేసినాడు. సదరు దావా మీ తకరారుకుగాను ది 16-6-42 న వాయిదా వేయబడినది. ఆ రోజున మీరు యీ కోర్టుయెదుట పగలు 11 గంటలకు హాజరై మీ తకరారు తెలుపుకొనవలెను. లేనియెడల నీపరోక్షమందు తీర్మానించబడును.

అనంతపురం 5-6-42 } P. Venkatesan, వాది వకీలు.

ప్రకటన

కృష్ణాజిల్లా మేధూరు కాపురస్తుడగు గుళ్లపల్లి వీరయ్య మనూరుడు సుబ్బయ్య నాతండ్రిగారు. వయస్సు 80 సం॥ములు సుమారు 6 మాసములనుండి మతి స్థిరము లేకుండా తిరుగుచున్నారు. ఆయన మనోభ్రాంతి పొందుతూవున్నారు. వారుగల స్థిరచరాస్తులతో ఆయనకు సంబంధము హక్కు యేమీలేదు. ఆయనను మోసపుచ్చి ప్రతిఫలము లేని ప్రామిసరీనోట్లు వగైరాలు సృష్టించి తన్ను నష్టపర్చవలెనని కొందరు ప్రయత్నించుచున్నట్లు తెలియుచున్నది. గనుక నా అంగీకారములేని అట్టి నోట్లు వగైరాలు చెల్లవనీ నన్నుగాని నాఆస్తిని గాని జవాబుదారి చేయజాలవనీ యిందు మూలముగా తెలియచేయుచున్నాను.

మేదూరు 27-5-42 } గుళ్లపల్లి వెంకటరత్నం.

తోటలను వృద్ధిచేయుట

మాదగ్గర చీని అంట్లు, చీనీఆకు-పేనంది, అన్నిరకముల మామిడిఅంట్లు, పూలరకములు, గ్రోటన్స్ అమ్మబడును. వలయువారికి మా సర్సరీ కేటలాగు వుచితముగా పంపబడును.

వై. యల్లారెడ్డి అండ్ సన్సు, సర్సరీమెన్, పాసింపోర్టు (కర్నూలుజిల్లా.)

జాతీయ పుస్తకములు

భారతీయనాగరిక, అహింసాతత్వము వేదకాలం నుండి క్రీస్తువరకు మన సంస్కృతి చరిత్ర అందలి పరిణామములు సహా వివరింపబడినవి.

1-వ భాగము (చారిత్రకము)	రు 1-0-0
2-వ ,, (ఆధునిక జీవితము, జాతీయ సమస్యలు)	0-12-0
రెండు కలిపిన ఖాదీ బైండు	2-0-0
జగత్కథ (ప్రపంచ చరిత్ర)	2-8-0
గాంధి చరిత్రము 240 పుటలు	0-8-0
నెహ్రూ చరిత్రము ,,	0-8-0
మౌలానా అజాదు చరిత్ర (కాంగ్రెసు అధ్యక్షోపన్యాసంతో)	0-4-0
తాతా చరిత్ర (పారిశ్రామికం)	0-8-0
నిర్మాణ కార్యక్రమం (డా॥ రాజేంద్రప్రసాదుగారి రచనకు తెలుగు)	0-2-0
జమీందారీ కమిటీ రిపోర్టు	0-4-0
జవాహర్లాలు వ్యాసములు	0-6-0

కో. శతకోపాచార్యులు, వకీలు, కాకినాడ.

SELLER'S LOTUS HONEY

సెల్లర్సు లోటస్ హనీ

కంటిలెన్సు లన్నింటికి, కాటరాక్టు, పైత్యము అమోఘమైన చికిత్స. కమిస్టు లందరివద్ద దొరకును. పుష్కలము ఉచితము. అనుకరణములు జాగ్రత—సెల్లర్సునే కొనుడు.

స్పెన్సర్ అండ్ కో, లిమిటెడ్., మద్రాసు.

గంటల పంచాంగం

చిత్రభాను సం॥ అ॥ జ్యేష్ఠ బ॥ నవమి
1942 సం॥ జూన్ 7 ఆదివారం
అ॥ న పా 6-44 ఉ భా తె 4-58 వర్జ్యం ప 2-22 మొ 4-0 కు.
బ॥ దశమి జూన్ 8 సోమవారం
సో॥ ద సా 6-38 రే పూర్తి వర్జ్యం సా 5-27 మొ 7-7 కు.

ఆంధ్రపత్రిక

1942 సం॥ జూన్ 6-వ తేది శనివారము

విషవాయు ప్రయోగము

సంగ్రామం ప్రారంభమై మూడు వత్సరములుగావచ్చుచున్నను, ఇంత వరకును యేపక్షమువారును గూడ విష వాయు ప్రయోగమును ప్రారంభించియుండలేదు. కాని రూజ్వెల్టు అధ్యక్షుడు జపానునకు గాపించిన హెచ్చరికను గాంచినచో, త్వరలోనే ఈ స్థితి మారి, ఉభయపక్షములును ధారుణమగు విషవాయుప్రయోగములను ప్రారంభించియుండక లేదు. కాని చైనాయందు జపాను సైన్యములు విషవాయువుల నుపయోగించుచున్నవని, చైనా అధికారులిదివర కనేక పర్యాయములు ఆరోపించియుండిరి. కాని, తగిన నిదర్శనములు లేవను కారణముచే, బ్రిటనుగాని, అమెరికా ప్రభుత్వముగాని అపు డెట్టి చర్యను గైకొనియుండలేదు. అటులనే ఇటీవల గప్యాయందు జర్మనులు గూడ విషవాయువుల నుపయోగించుచుండి రని ఇటీవల రష్యను అధికారులు కొందరు ఆరోపించిరి. దానిని పురస్కరించుకొని, జర్మనీ, రష్యాలో విషవాయువుల నుపయోగించినయెడల, జర్మనీని అంత కనేక రెట్లు విషవాయువులతో ముంచి యెత్తెద మని చర్చిలు ప్రధాని హెచ్చరించెను.

జర్మనులు జపానును గూడ ఈ యారోపణల ఖండింపవచ్చును. కాని, ఈ పరస్పరానుమానములు ఆరోపణల వలన తుదకు కొలది కాలములోనే ఉభయపక్షములును గూడ, ఒకరిపై నొకరు విషవాయు ప్రయోగములకు దిగవచ్చును. ఉభయపక్షములునుగూడ అట్టి యుద్ధమునకు అపారమగు విషవాయు పూరితము లగు ఆయుధములను ముందుగుండు సామగ్రిని సిద్ధ మొనర్చుకొనుచునే యుండిరి. నేటి యుద్ధ దేశము లన్నియును గూడ, విషవాయు ప్రయోగమును నిషేధించు హేగు, వాషింగ్టను ఒడంబడికలపై సంతకములు చేసినవే. కాని, ఆఒడంబడికల నిపు డెవరును లక్ష్యపెట్టనటుల గనుపింపదు. యుద్ధమున విషవాయు ప్రయోగమువలన కవనరక్షితు లగు సైనికులకంటె అమాయికు లగు ప్రజాబాహుళ్య మధికముగ నష్టపడవలసి యుండును యుద్ధదేశములందు ప్రభుత్వములు భయంకర మగు విషవాయుప్రయోగముల కిదివరకే తమ ప్రజలను సిద్ధపరచుకొని, వారి రక్షణ కవసరమగు కవచములను సమకూర్చుకొని యుండిరి. విషవాయు ప్రయోగము నొకరు ప్రారంభించిన పిదప ఆపుట కష్టము. మరుక్షణమే అన్ని రంగములకును గూడ వ్యాపించును. భారత దేశము గూడ ఇపుడు యుద్ధ దేశము చెప్పరాని కష్టములకు గురి గావలసివచ్చును.

వ్యాఖ్యలు-విమర్శలు

"ఎల్లప్పుడూ కొందరిని మోసగించవచ్చు. కొంతకాలం అందరినీ మోసగించవచ్చు. ఎల్లకాలం అందరినీ మోసగించటానికి ఎవ్వరి తరమూకాదు." బరిస్పారాష్ట్ర అసెంబ్లీలో కాంగ్రెసుపక్షానికి చెందిన గోపాలదాస్ మిశ్రాప్రభృతులు కొందరు కాంగ్రెసు విద్రోహులై కాంగ్రెసేతరపక్షాలతో కలసి మంత్రి వర్గంస్థాపించినసంగతి మాపాఠకులకు తెలిసిన విషయమే. ఏనాడో ఈనడుమంత్రపు మంత్రివర్గం అంతరించి వుండాలిసింది. కాని, మంత్రివర్గంవారు పార్లమెంటరీ సంప్రదాయాలను పాటించక పోవడంచేతనూ, ఉత్కళ రాష్ట్ర గవర్నరు వారికి పక్షతోడుగా నిలవడంచేతనూ ఈ మంత్రివర్గం రెండుతరుల శిఖండివలె మొండిబ్రతుకు బ్రతుకుతూ వచ్చింది.

* * *

ఇటీవల కళ్లికోట రాజాగారూ, ప్రజ సుందరదాసుగారూ మంత్రివర్గపక్షమునుంచి చీలిపోవడంతోనే ఉత్కళ అసెంబ్లీలో మంత్రివర్గానికి నామమాత్రంగానైనా మెజారిటీలేకుండా పోయింది. రాష్ట్రంలో పుడయించిన క్లిష్టపరిస్థితులనుగురించి చర్చించటానికిగాను ఉత్కళరాష్ట్ర శాసనసభను వెంటనే సమావేశపరచవలసిందని 29 మంది కాంగ్రెసుపక్షసభ్యులు గవర్నరుగారికి విజ్ఞాపనను అంపుకున్నారు. సాధుచరణ్ దాసుగారి రాజీనామావల్లనూ, కినాయ్‌శామాల్‌గారి మరణంవల్లనూ కలిగిన ఖాళీలకు ఎన్నికలు జరుపవలసిందని కూడా వీరు కోరుతున్నారు.

* * *

బలంలేని బినామీమంత్రివర్గాన్ని అధికారంలో వుంచడం ఆశ్రీయమే కాకుండా, ప్రభుత్వానికి అప్రతిష్టకూడాను అందుచేత వెంటనే గవర్నరుగారు అసెంబ్లీనిసమావేశపరచి మంత్రుల, ప్రతికూల పక్షసభ్యుల బలాబలాలను నిర్ణయించాలి, లేదా మెజారిటీ సాధించలేని మంత్రులచేత తమపదవులకు వెంటనే రాజీనామా యిప్పించాలి.

* * *

రావుబహదర్ ఆమంచర్ల సుబ్బు కృష్ణారావుపంతులుగారు 64వ యేట స్వర్గస్థులైనారని విని మిక్కిలి విచారిస్తున్నాము. కృష్ణారావు పంతులుగారు బహుకాలం చెన్నపురి శాసనసభ్యులుగాను, నెల్లూరు జిల్లాబోర్డు అధ్యక్షులుగాను పనిచేసి ప్రజలచేతనూ, ప్రభుత్వంవారిచేతకూడా మెప్పుపొందినవారు. ల్యాండు రివిన్యూ, స్థానిక స్వపరిపాలన మొదలైన సమస్యలను గూర్చి చెన్నపురి శాసనసభలో వీరు కావించిన ప్రసంగాలు పైవిమర్శల్లో వీరికిగల పాండిత్యానికీ, అందు వీరుచేసిన అపరిమితమైన పరిశ్రమకూ తార్కాణాలు.

* * *

కృష్ణారావుగారు ఏ వ్యవహారంలోనైనా మొహమాటం అనేది లేకుండా నిర్భయంగా వాదించే స్వభావంకలవారు 1917 లో నెల్లూరులో జరిగిన ఆంధ్రమహాసభలో ప్రధాన స్థానంవహించి, ఆప్పటినుంచి ఆంధ్రోద్యమానికి పట్టుగొమ్మగా నిలబడిన వారు. ఆనారోగ్యకారణంచేత ఇటీవల కొలది సంవత్సరాలుగ ప్రజోద్యమాల్లో అంతగా పాల్గొన లేకపోయిననూ మొన్న మొన్నటివరకూ స్థానికసమస్యలు చెక్కిన్టిలో శ్రద్ధ వహిస్తూనే వుండినారు. 64 యేండ్లకి నీరికిఆయుర్దాయం నిండినందుకు వగస్తూ, కీర్తిశేషుల బంధు మిత్రులకూ, కుటుంబానికీ, మా సానుభూతిని అందజేస్తున్నాము.

అంటువ్యాధిని వ్యాపింప జేయుచున్నావా?

దేశంలో ఒక భయంకరమైన జబ్బు వున్నది. అది మానవుని మనస్సు చెడగొట్టి అధైర్యవంతునిగా చేస్తుంది. ఆ జబ్బే 'పుకారు'. అందరికిశత్రువైనజపానే దానినిపుట్టించుచున్నది. మీ స్నేహితులకు చెప్పి అట్టి దానిని వ్యాపింపజేయకుడు.

పుకారులను నమ్మకుడు

జపానుకు ఎదుర్కొనుటకు హిందూ దేశ యుద్ధదళమును తయారుచేయుడు

చాకలిగజ్జి

చర్మవ్యాధులకు, డి, డి, డి. ప్రిస్క్రిప్షన్ D. D. D. Prescription సులభమునాను, త్వరగానను భూత్పునను. "18 భూధములుగా నేను చాకలిగజ్జనే బాధపడుచుంటిని. డి, డి. డి. D. D. D. వాడగా మూడువారములలో పూర్తిగా నూనినది." అని ప్రొకరు తెలుపుచున్నారు. అది క్రిమిసంహారిణి యగుటచే, సరిగా చర్మములోనికి యింకి మీకు బాధనుకల్గించు క్రిములను, విషములను పోగొట్టును. యే కెమిస్టువద్ద నుంచైన లేక బజారు నుంచైన ఒక డి.డి.డి. ప్రిస్క్రిప్షన్‌ను D. D D. Prescription తెచ్చుకొనుడు.

డిపో స్టాకిస్టులవద్ద టోకువ్యాపారము మాత్రమే.
1. అశర్డన్ అండ్ కో., (ఈస్టర్న్) లిమిటెడ్. 28, అపోలా వీధి, బొంబాయి; 2. అశర్డన్ అండ్ కో., (ఈస్టర్న్) లిమిటెడ్. 4, మిషనరీ, కలకత్తా; మూర్ డవెల్ అండ్ కో., లిమిటెడ్. ఇంగ్లండ్‌లైకి లిమిటెడ్, మద్రాసు; యస్. జి. అండ్ జి. ఖుజాన్ ఎల్లాహీ, సౌత్ నేపియర్ రోడ్డు, కరాచీ.

D.D.D. PRESCRIPTION
డి. డి. డి. ప్రిస్క్రిప్షన్

దంపుడు బియ్యం

అఖిలభారత గ్రామపరిశ్రమల సంఘమువారే నర్టిఫికేటు పొందబడిన బిటబిన్ రైస్ అపోసియేషన్ ద్వారా తెనాలిలో తయారగుచున్న అన్నిరకముల దంపుడు బియ్యములకు అడ్వాన్సుపంపుతూ ఆర్డరులనిచ్చి తెప్పించుకొన కోర్తాను.

మద్ది వెంకటరంగయ్య, గుంటూరు.

బలిష్టు, గర్భము

ఏ కారణముచేనైనను 4, 5, మాసములుగా కలిగిపోయినచో "దురు (పవర్తిని", గర్భస్రావంటు రిజిష్టర్డు, నివారించును. వెల రు. 2/- పోస్టేజి 0-8-0.

సంతాన నిరోధము "పర్యతి" గర్భస్రావంటు రిజిష్టర్డు గర్భమురాదు. ఆరోగ్యమును, చెరపక క్రమ ప్రసవమును కలిగించును. శాశ్వతమునూ నుండుటకు రు. 3/- తాత్కాలికము రు. 1-8-0. పోస్టేజి వేరు. ఇంగ్లీషులో వ్రాయుడు.

KAVIRAJ R. CHAKRAVARTHY,
24, Debendra Ghosh Road(A,P,M.)Calcutta
Phone South 308.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జూన్ 6:—12-30 గం॥

పవరను 1-కి	(టోకుధర)	36-14-0
పవరను 1-కి	(చిల్లరధర)	37 0 0
మింటుబార్ గోల్డు తులా 1-కి	(రెడి)	48 4-0
గోల్డుమూసా తులము 1-కి		47-12 0
సీమ వెండి తులము 100-కి	(రెడి)	81-0-0
వెండి ,,	(వాయి)	77-12-0
వెండి తులం 1-కి		0-13-3

కావలెను

అనంతపురం మునిసిపాలిటి

సంగీతము నేర్పు యోగ్యత కలిగి గ్రేయినింగు అయిన హైయ్యర్ గ్రేడ్ ఉపాధ్యాయురాలు కావలెను. జీతము స్కేలు రు 20-½-24/2-2-30 లు. ఉద్యోగము ఖాయమైనది. దరఖాస్తులు 15-6-42 తేదీలోగా చేరునట్లు పంపుకొనవలెను.

మున్సిపల్ ఆఫీసు అనంతపురం | ఎస్. సీతారామయ్య, కమీషనరు.

నెరసిన వెండ్రుకలు

పోగొట్టుడు.

వెండ్రుకల రంగులో శాశ్వతము. మా అయుర్వేదిక్ "కేశసంజీవని" (సెంటెడ్) మూసె తెల్ల వెండ్రుకలను శాశ్వతము నలుపుగా మార్చును. నమ్మకపోయినచో కొండింతలు ఖరీదు వాపసు గ్యారంటీ. కొద్దిగా నెరసిన పెల రు 2/- హెచ్చుగా నెరసిన రు 3/-లు. తలంతా నెరసిన రు 4/-.

బాబులు యింగ్లీషులో వ్రాయుడు.

SANJIWANI AUSHDHALAYA,
No. 44 P. O. Warisaliganj (GAYA).

టెండరు నోటీసు

పాలకొల్లు మునిసిపాలిటి

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా 1942-43 సంవత్సరమునకు ఈ మునిసిపాలిటి ఉపయోగం నిమిత్తం కావలసిన స్టేషనరీ సామానులు లైటింగు సామానులు సరఫరా చేయుటకు సీలుచేసిన టెండరులు 18-6-1942 మధ్యాహ్నము 12 గంటలవరకు కమీషనరు గారిచే తీసికొనబడును. టెండరు మరతులు ఫారములు మునిసిపల్ ఆఫీసులో రెండురూపాయలు జమకట్టిన మీదట పంపించబడును.

(సం.) బి. సూర్యనారాయణరావు, కమీషనర్.

భగవద్గీత-బైబిల్-కొరాను

క్లాత్ 1018 పుటలు రెండవ ముద్రణ	రూ. 4-0-0
మహాపురుషుల జీవితములు	,, 2-0-0
శ్రీ కృష్ణచైతన్యావతారము	,, 2-0-0

మూడు బళేకొనువారికి రు. 6-0-0 మాత్రము పోస్టేజి రు. 1-6-0 వేరు.

వి.వి. రత్నశర్మ, దుర్గాఅగ్రహారం, బెజవాడ.

టెలిఫోను: 22320 స్థాపితము: 1932 టెలిగ్రాములు: "NANDTALI"

ఆర్. బ్యాంకీలాల్ అండ్ కో.

కమీషన్ ఏజంట్లు,
37, మార్వారి బజారు, బొంబాయి.

ది ఈస్టిండియా కాటన్ అసోసియేషన్ లిమిటెడ్.
ది మార్వారి ఛేంబర్ ఆఫ్ కామర్సు లిమిటెడ్.
ది బాంబే బులియన్ ఎక్స్ఛేంజి లిమిటెడ్.
ది బాంబే గ్రెయిన్ అండ్ సీడ్సు అసోసియేషన్ లిమిటెడ్‌లో సభ్యులు.

మేము ప్రత్తి, అవిసెత్తులు, బంగారు, గోధుమలు, వెండి, వేరుశెనగ, ప్రత్తిగింజలు, ఆముదాలు వగైరాల రెడీ అండ్ ఫార్వర్డు వ్యాపారము చేయుదుము. వ్యాపారపరములకు మార్కెటుపలహాళు వ్రాసి తెలిసికొనుడు.

పుణ్యము! పురుషార్థము

గోభూమి అయిన మనదేశంలో దుంపనేతులు, డబ్బాపాల వాడుక ఎక్కువై పశుగణం క్షీణించి పోతోంది. పరిశుభ్రము, రుచికరమై వెన్నకాచిన నేతితో, భోజన, ఫలహారాలను సేవించి మీ ఆరోగ్యంతోపాటు, పశుగణశ్రేయం కూడా కాపాడండి.

శ్రీ కృష్ణా లన్చ్‌హోమ్,
మెయిన్ బజారు, ఏలూరు.
బ్రాంచి:—భోజన, ఫలహారశాల,
స్టేషన్‌రోడ్డు, పవరుపేట.



స్వాతంత్ర్య కృషి

అధిక ఆహారమును పండించుడు.

హిందూదేశపు యుద్ధదళమును తయారుచేయుడు.

ఆంధ్రదేశ వార్తలు

ధర్మవరము

జూను 3:— ఇచటికి 3 మైళ్ల దూరము. న్న గొట్లూరునందు కడచిన 4, 5 దినము లో కలరావలన 2 గతించిరి. (స్వ. వి.)

సీతారాంపురం

జూన్ 3:— స్థానిక చరఖాక్లబ్బుకు ట్నములు చేయించుకునేనిమిత్తం పీడి డ యెస్టేటు ప్రొప్రయిటరు శ్రీ ఇనుగం శ్రీ రంగనాయకులుగారు రు 30లు విరాళ మునంగిరి. (స్వ. వి)

తాడికొండ

జూన్ 3:— మే 26 రాత్రి శ్రీ గుం గారు సరస్వతీ నాట్యమండలివారు "గయో పాఖ్యాన నాటకమును" ప్రదర్శించి అందు ల్ల వచ్చిన ద్రవ్యమును మద్రాసు శ్రీ భారతీపుస్తక భాండాగారమున కొసంగిరి. (ఒ. వి.)

నండూరు

జూన్ 3:— శ్రీ వేణుగోపాల గ్రంథా యు ద్వాదశవార్షికోత్సవము జూను 1 వ దీ జరుపబడినది. సాహిత్య విశారద, వర్షక శిరోమణి శ్రీయుత కోన వేంకట యశర్మగారు అధ్యక్షత వహించిరి. (ఒ. వి.)

కాకరపర్రు

జూన్ 3:— మే 30, 31 తేదీలలో ఉద యములందును సాయంకాలములందును, శ్రీ హరి ఓరుగంటి నరసింహమూర్తిగారు మా గానము విచ్చేసి "హిమాలయ యాత్ర: స్థల దర్శనము, యోగాభ్యాసము, భక్తి రాగము" మొదలగు విషయములనుగూర్చి ప్రసంగములు నిచ్చిరి. (ఒ. వి)

కనిగిరి

జూన్ 3:—1-6-42 తేదీ షుమారు గం. 10-30 లకు కనిగిరిగ్రామములో ఆకస్మికము గా కొన్ని యిండ్లు నిప్పుఅంటుకొనినవి. వెంటనే పోలీసు సబుయిన స్పెక్టరువారు సిబ్బంది సివిల్ గార్డులతో సహా వచ్చి చుట్టు ప్రక్కలవున్న పూరిండ్లు అంటుకోకుండా స్వయముగా నీళ్లుచేసి యిండ్లు చల్లార్చి కనిగిరిగ్రామమునకు కలుగబోయే అగ్ని ప్రమాదమును పారదోలినారు. (ఒ. వి.)

కోవెలకుంట్ల

జూను 3:—పోయినవెల 15 తే నుండి ఈతాలూకాలో క్రొత్తగా యొక్కడను కల రాకేసులు రిపోర్టులు రాలేదు. కాని నిన్న మొన్నటినుండి భీమునిపాడు, చాకరాజుపే ముల, దొర్నిపాడు గ్రామాదులలో కలరా తగిలి కొందరు చనిపోయినట్లు రిపోర్టులు వచ్చినట్లు తెలియుచున్నది. (స్వ. వి.)

రాజాం

జూన్ 2:—మొన్నటిదినంసాయంకాలం 7 గంటలకు రాజాంపట్టణ కాంగ్రెసువారి యాజమాన్యమున శ్రీ. పి. పుండరీకాచారి గారి అధ్యక్షతను జరిగినసభలలో శ్రీ కరు ణాకరం సుబ్బారావు యమ్. యల్. ఎ. గారి పయిన్నప్రభుత్వం జారీచేయించిన నిర్బంధపు టుత్తరువు యెట్టి పరిణామములు లేక రద్దుపరుప వలెననియు, రాజకీయ ఖైదీలను డిటెన్యూలను విడుదల చేయవలెననియు కోరుచూ తీర్మా నములు గావింపబడెను. (స్వ.వి)

తిరుపతి

జూను 4:— 2-6-42 తేది పగలు 10 గంటలప్పుడు పడసాలపీధి వొడ్డెగుడిసెలలో 100 గుడిసెలు నిప్పంటుకొని భస్మమయినవి. అగ్నికితోడు ప్రమాదమైనగాలిన్నీ వీచినం దున ఏలాటిప్రమాదము చేయుటకున్నూ వీలు లేకపోయినది.

8-6-42 తేది జరిగిన అతిజరూరు మునిసి పల్ సభలో మునిసిపల్ ద్రవ్యమునుండి ఒక్కొక్క గుడిసెకు రు 15/- లు విరా శము లివ్వవలసినదిగానున్నూ చిత్తూరు జిల్లా కలెక్టరు మద్రాసుగవర్నరు మద్రాసు గవర్నమెంటువారు విరివిగా విరాళము లివ్వ వలసినదిగా తీర్మానించిరి.

మునిసిపల్ ఛైర్మన్ శ్రీ యం. శ్రీనివాసా చార్యులు. (స్వ. వి.)

కనుపర్రు

జూన్ 3:— నర్సరావుపేటతాలూకా కనుపర్రుగ్రామములో 31-5-42 తేదీన "శ్రీ గాంధీ" సారస్వత నిలయముయొక్క నాల్గవవార్షికోత్సవమున నర్సరావుపేట మ్యునిసిపల్ హైస్కూలు ప్రధానోపాధ్యా యులగు శ్రీ తురుమెళ్ల వెంకట లక్ష్మీనర సింహారావు బి. ఏ. యల్. టి. గారి అగ్యక్షతను జరిగెను.

1942-43 సం॥ నకు యీ క్రింది పాలక వర్గ మెన్నుకొనబడెను.

నర్సరావుపేట తాలూకా కనుపర్రు గ్రామములో ప్రకృతి సేవాసదనం పేరుతో ది 1-6-42 తేదీన నూతనముగా ప్రకృతి చికిత్సాలయం ప్రారంభించబడెను. (ఒ. వి.)

బ్రిటిషువిమానదాడులు

ఆస్టెండు, లాహోవర్ విద్యుచ్ఛక్తి కేంద్రములపై బాంబులు

ఆస్టెండునుండి బ్రిటెన్నీవరకు ఏకకాలమున దాడి

లండన్, జూన్ 6:—

నిన్న (శుక్రవారము) పగటిపూట జరిగిన దాడులలో ఆస్టెండు, లాహోవరులయం ద లి విద్యుచ్ఛక్తి స్టేషనులపై సూటిగా బాంబులు పడినట్లు గాననయ్యెనని నేటి ఉదయమువిమా నశాఖవారు ప్రకటించుచున్నారు. పూర్వ దాడుల విషయమై ప్రకటనలో ఈ క్రింది విషయములు కలవు:—

సోమవారము రాత్రి రూరుపై దాడి జరి గినప్పుడు మరి నాల్గు శత్రు విమాన ము లు నాశము చేయబడెను. అనగా మొత్తము 6 శత్రు విమానములు నాశమయ్యెను. ఈ దాడి నుండి ఒక బాంబరు తిరిగి రాలేదని ప్రకటన జరిగియుండెను. దీనియందలి ఆర్గురు వైమాని కులు సముద్రమునుండి రక్షింపబడిరి. రూరు పై మంగళవారము రాత్రి దాడి జరిగినప్పు డు రెండవ శత్రువిమానము నాశముగావింప బడెను.

నాల్గువైపులుగా ఏకకాలమున దాడి

లండను, జూన్ 6:—

నిన్న శత్రు ఆక్రమిత దేశములపై జరిగిన బ్రిటిష్ విమానదాడిలో నాల్గు ఫిరంగులుకల 'విరల్ విండు' విమానములు పాల్గొనెను. మహత్తరమైన ఈ దాడి నాల్గువైపులుగా జరిగెను. బెల్జియమునందలి ఆస్టెండునుండి సముద్రతీరము నానుకొని బ్రిటెన్నీవరకుగల ప్రదేశములపై ఏకకాలమున దాడి జరిగెను. ఏకకాలమున నాల్గుప్రదేశములను నుగ్గునుగ్గు చేయు నూతనపద్ధతి జర్మనులకు కలవరము కలిగించెను. ఆస్టెండు, లాహవర్, మార్లెయి, లానియను, ఆబవిల్లీలు బ్రిటిష్ బాంబరులకు లక్ష్యములుగానుండెను. మార్లెయి, లానియను అను స్థలములనుండి కాన్వాయిలపై దాడి గావించు జర్మను జలాంతర్గాములను విమాన ములను బయలుదేరుచుండును. ఈ స్థలము లను బోస్టనులు మొదట నుగ్గునుగ్గుచేసెను. తరువాత స్పిట్ ఫైర్లు, విరల్ విండు బాం బర్లు తమ ఫిరంగులను ప్రయోగించెను. హాం గర్లు మండెను. భూమిమీది విమానములు తగలబడెను. ఇది యిట్లుండ 100 స్పిట్ ఫైర్లు ఆబవిల్లీపై దాడి జరుపుచుండెను.

కెలే-డన్ కర్కు ప్రాంతమువై దాడి

లండన్, జూన్ 6:—

నేడు (శుక్రవారము) మన ఫైటరు దళ ములు ఉత్తరఫ్రాంసుపై దాడులు గావిం చెను. నేడు ఉదయము కెలే-డన్ కర్కు ప్రాంతముపై దాడి జరిగెను. మధ్యాహ్న సమయమున బోస్టను బాంబర్లు, ఫైటర్ల రక్షణముతో వెళ్లి లాహోవర్, ఆస్టెండులపై దాడులు గావించెను. మరియొక విమాన దళము బ్రిటెన్నీయందలి విమానాశ్రయ ములపై బాంబులు వేసెను. ఈ దాడులలో బ్రిటిష్ ఫైటర్లు 6 జర్మను ఫైటర్లను నాశము గావించిరి. 6 బ్రిటిషు ఫైటర్లు కనబడుట లేదు. కాని, ఒకవిమానమును నడుపువాడు సురక్షితముగా నున్నాడు. ఈ దాడులకు సంబంధించిన వివరము లింకను తెలియ లేదు.

కందుకూరు

జూను 1:—కందుకూరు తా॥ సింగరభొట్ల పాలెం అగ్రహారములో ఈ మేనెల 30, 31 తేదులలో చేతావని యాందోళనను గురించి దియు, జీవుడు, లోకాంతరములు, కర్తాను భవము అను విషయములను గురించియు శ్రీ మద్దులపల్లి వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రిగారు రెండుపన్యాసము లొసగిరి. (ఒ. వి)

బరంపురం

జూన్ 3:— బర్మా కొందిశీకుల బంధువులనుగురించి ఆంధ్రజిల్లాలలో పని చేయుచున్న వారెల్లరు తన్నివారణోపాయ ములను, 14, 15, తేదీలలో యిచ్చట సమా వేశముగానున్న గంజాం కోరాపుట్టి ఆంధ్ర మహాసభవారికి సూచించుకొరకు 14 వ తేదీ మధ్యాహ్నము శ్రీ శిరొంబిరంగాచార్యులు గారి అధ్యక్షతను సమావేశమగుదురనియు, ఇందు పాల్గొనదలచు కార్యకర్తలు సన్మాన సంఘమువారికి యీనెల 12 వ తేదీ లోపుగా తమదివరకు ఏయేజిల్లాలలో పనిచేయు చున్నదియును తెలియపరచుచు సమావేశ మున సూచించు ముఖ్యవిషయములను ముం దుగా తెలుపవలెనని బి. సదానందమూర్తి (అర్గసైజరు) గారు కోరుచున్నారు.

* * *

గంజాం కోరాపుట్టి ఆంధ్రమహాసభతో పాటు గంజాం కోరాపుట్టి గ్రంథాలయ మహా సభ జరుపుతు, ఏతత్సభకు శ్రీ ఆయ్యంకి వెంకటరమణయ్యగారిని అధ్యక్షులుగా ఆహ్వా నించుట ఎంతయో కోరదగియున్నది. (స్వ. వి.)

వెద్ద బ్రిటిష్‌నావల ముఠా ఇండియా చేరెను

ఆయుధసామగ్రులు బ్రిటిష్ సేనలు అపారముగా వచ్చిదిగినవి

ఒక్కనావకూడా నష్టముకాకుండా నావలన్నీ క్షేమంగాచేరినవి

ఢిల్లీ, జూన్ 6:—

గత మాసారంభములో బ్రహ్మాండమైన బ్రిటిష్ నావలముఠా యొకటి ఇంగ్లాండునుంచి ఇండియాకు చేరినదని యిప్పుడు ప్రకటింపబడినది. ఇంత పెద్దనౌకాముఠా యిదివరకెన్నడూ ఇండియాకు చేరియుండలేదు. భారతదేశ రక్షణకు అపారమైన ఆయుధ సామగ్రియును, సేనలును యీ నావలమీద వచ్చి దిగినవి. భారతదేశరక్షణకు కావలసిన సహాయము నంతను పంపెదమని బ్రిటిష్‌వారు చేసిన వాగ్దానము ప్రకారముగా యిప్పుడీ సేనాబలమును ఆయుధ బలమును ఒకపెద్ద కిస్తీగా పంపించియున్నారు.

సర్ స్టాఫర్డ్‌క్రిప్సుగారు ఇండియాకు వచ్చి ఏప్రేలుమాసంలో ఇండియానుంచి తిరిగి వెళ్లిపోవుచుండినప్పుడు, భారతదేశ రక్షణార్థమై ఇంగ్లాండునుండి పంపగల్గిన సహాయమంతయు పిలైనంత శీఘ్రంగా పంప బడునని చెప్పియుండిరి. ఈ నావలముఠా బయలుదేరి యుండుట వారికి తెలిసి ఆమాట అప్పుడు అన్నారు. ఇంగ్లాండునుంచి ఇంత పెద్ద నావలముఠా ఇదివర కెన్నడున్నూ ఒక్కసారిగా బయలుదేరి ఇండియాకువచ్చి యుండలేదు. వచ్చిన నావలన్నియు ఇండి యాలో ఒక్కరేవులో దిగుటకు వీలులేక పోయినది. వచ్చిననావలు అంత ఎక్కువగా నుండుటవల్ల, అవి యన్నియు వేర్వేరు రేవు లకు చేరవలసినవయ్యెను. ఆరీతిగా ఆ నావలలోని సేనలను ఆయుధ సామగ్రులను వెంటవెంటనే రేవులలో దింపడ మైనది.

ఒకరేవులోనికి నావలు కొన్ని రాగానే నావలలోనున్న సైనికులు ఓడల పైభాగం మీద గుంపులుగాచేరి ఉత్సాహపూరితులై కిమకు స్వాగతమిచ్చు నిమిత్తమై ఎదురొక్కు లుగా వచ్చుచున్న అధికారులకు జయవాద ములను పలుకుచుండిరి.

ఈ నావలకువెంట కొన్ని డెస్ట్రాయరు యుద్ధనావలు కాపుదలగా వెన్వెంటవచ్చెను. ఈ నావలముఠామధ్య ఒక పెద్ద బ్రిటిషు యుద్ధనావ ఉన్నది. ఈ పెద్ద యుద్ధనావ ఈ నావలముఠాను యావత్తు అహోరాత్రాలు కంటికి రెప్పవలెకనిపెట్టి కాపాడుతూవచ్చింది. ఇదిగాక, రాయలు ఇండియను యుద్ధనావలు కూడా లైనాతీగా నడచినవి. ఈ నావల ముఠా ఇండియా కోస్తాకు చాలా మైళ్ల దూరంలో ఉండగానే ఇండియానుండి కొన్ని యుద్ధనావలు యెదురేగి, ఆ నావల ముఠా వెంటఉండి సముద్రతీరమునకు సుర క్షితంగా తీసికొనివచ్చినవి. ఇండియాను ఇండియను విమానదళము తాలూకు విమా నాలుకూడా యెదురొక్కనివెళ్లి ఆ నావల ముఠాపైన అంగరక్షగా ఎగురుచుండెను.

పంపబడిన బ్రిటిష్ సైన్యములు

ఈ నావలముఠాలో పంపబడిన బ్రిటిషు సైన్యములలో కాల్బలము, ఫిరంగిదళము, పెంటారుశకటము మొదలగు సేనలు కలవు. ఆధునిక యుద్ధతంత్రంలో ఇంగ్లాం డులో బాగా సైనికశిక్షణానుభవము పొంది నటువంటి భారతీయసైనికులు, సైనికోద్యో గులు స్వదేశమునకు తిరిగి వచ్చుచున్నటు వంటివారుకూడా చాలామంది యీనావలలో కలరు. సుప్రసిద్ధులైన బాంబు విమానాల వైమానికులు, పోరాటవిమానాల వైమాని కులు ఆ సైనికదళములలో కలరు. జర్మను విమానాలతో అతి సాహసంగా పోరాడిన అమెరికను వాలంటీరుదళ వైమానికులుకూడా కలరు. ఫ్రాన్సులో ఇంగ్లండులో లిబియాలో జరిగిన యుద్ధంలో బిరుదుమగలై పోరాడి డి. యఫ్. సి. బిరుదు పొందిన యోధులు కూడా యీ సైనికదళములలో కలరు.

భారతదేశరక్షణకు అమెరికను కిట్టిహాకు విమానాలు ప్రధానమైన విమానబలముగా పంపబడుటవల్ల, యీ కిట్టిహాకు విమానాల తాలూకు వైమానికులు చాలామంది వచ్చారు వీరందరూ చాలా ధైర్యోత్సాహములతో ఉన్నారు. జపానువారితో పోరాడుటకై కుతూహలాయత్తచిత్తులై యున్నారు.

ఆయుధ సామగ్రులు

విమానాలు, టాంకులు, విమానఘ్న ఫిరం గులు, అనేకరకాల మోటారు శకటములు, అనేకటన్నుల మందుగుండు సామగ్రులు, యీ నావలముఠాలో దిగుమతి చేయబడినవి. రేవులలో యీ ఆయుధసామగ్రు లన్నియు పెద్ద గుట్టలు గుట్టలుగా దింపబడెను. రేవు యావత్తు పెద్ద మందుగుండు కొఠారుగా నిర్మించెను.

ఈ ఆయుధసామగ్రు లన్నియు వెంట వెంటనే రైళ్లమీద ఇండియాలోని వివిధ ప్రాంతములకు రవాణా చేయబడెను.

ఈవిధంగా క్రిందటిమాసం పెద్ద బ్రహ్మాం డమైన నావలముఠా లవలేశమైనా చెక్కు చెదరకుండా ఇండియాకు చేరినది.

మార్కాపురం

జూను 2:—నిన్నటి సాయంకాలము 7 గంటలకు ఈ పుర శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర రాధిపలకల పరిశ్రమాలయావరణమునందు హిందీ పాఠశాలా విద్యార్థులు హిందీ అభి మానులు, శ్రీ మూర్తి సత్యనారాయణ బి. ఏ. బి యల్. ప్లీడరుగారి అధ్యక్షతను సమా వేశమయిరి. అందు సమావేశాధ్యక్షులు శ్రీ సత్యనారాయణగారు, హిందీ కోవిద శ్రీ చలసాని కృష్ణరాపు హిందీప్రచారక్ గారు, ఓ. వి. రమణయ్య, పాలు వాది చెన్నయ్యగార్లు హిందీ ప్రాముఖ్యమును, హిందీవిద్య నభ్యసించ వలసిన విధానమును ముఖ్యముగ ఈ పట్టణవాస్తవ్యులకు పలకల వ్యాపారమునందు హిందీ యేవిధముగ ఉప యోగపడునది వివరించుచు, ప్రతి ఒక్క డును హిందీవిద్య నభ్యసించవలెనని కోరుచూ నుపన్యసించిరి. (స్వ. వి.)

హిందూపురం

జూన్ 4:-నిన్నటి సాయంకాలము 5 ఘంటలకు హిందూపురముతాలూకా కైతు మహాసభ జిల్లాకలెక్టరుగారి అధ్యక్షతక్రింద జరిగెను. జిల్లాకలెక్టరుగారు సభను ప్రారం భించుచు కైతులు యిదివరకు అనుసరించిన రీతిగాక యికమీదటనైనా వ్యాసారపు పంటలు పండించుటమాని ఆహారపదార్థాలను ఎక్కువగ పండించవలసినదనియు, కొన్ని భూములలో సర్కారు సిస్తు లేక రైతులు ఆహారపదార్థాలను పండించుకొనుటకు జారీ చేసిన ఉత్తరువులను రైతులకు తెలిపిరి. జిల్లా వ్యవసాయపు ఉద్యోగి రా. సా. దొంతి భీమయ్య పెందలగువారుకూడ మాట లాడిరి. (స్వ. వి.)

లివరైట్సుకంపెనీ
హెడ్ ఆఫీసు: తణుకు వయా గోదావరి.

ఒక్కరాత్రిలో క్రొత్త సౌందర్యము
ఎల్లప్పుడు మీచర్మమును శుభ్రముగా నుంచుటకు ప్రకృతియొక్క పద్ధతికి తోడ్పడిన, మీరు నిశ్చయముగా ప్రతిదినము తెల్ల వారు సరికి క్రొత్త అందముతో మేల్కాంతురు. దానికి యిదొక మంచిమార్గము. ఏ కెమిస్టు, స్టోరు లేక బజారునుంచిగాని శుభ్ర మైనమెర్కొలైజ్ డు వాక్సును తెచ్చుకొని, మీరు నిద్రించుటకుముందు ప్రేళ్లకొనలతో బాగుగా రుద్దుడు. మీరు నిద్రించునప్పుడు, మెర్కొలైజ్ డ్ వాక్సు మీకు తెలియకుండా లేతచర్మమును ఆరోగ్యముగాను, శుభ్రము గాను, అందముగాను నుంచును.

ఒక్కరాత్రిలో యీస్వతస్సిద్ధమైన మార్గ ము కృత్రిమమార్గములు, లోమన్లకు యెట్లు మించిపోవునో మీకు చూపును. లోకల్ సేజంటు: ఏ. యల్. చౌదరి, పో. బా. 25, మద్రాసు. No. 1

Mercolized Wax

జెన్సన్ అండ్ నికొల్సన్
భ్రాంతికారకరచనా సహకారము
బర్మా-షెల్

జెన్సన్ అండ్ నికొల్సన్ రంగుల రసాయనికవర్గమువారును, షెల్ పెట్రోలియం పారిశ్రామిక రసాయన పరిశోధకులును

జెన్సోలాస్ పెయింట్

(రంగును) ఇండియాలో ఇండియాకోసము తయారుచేయుటకు సహకారం చేశారు.

దీనిని తయారుచేయుటలో కోలాస్ బెటూమినస్ ఎమల్షన్ (మిశ్రమము), ప్రధానాధార పదార్థముగా స్వీకరించబడినది. దీనికి,—చౌకయై అతిశ్రేష్ఠముగా అరిపోయే గుణముగలిగి, ఒకేతరహాలో యేకమాత్రపు వర్ణ సాంద్రతగలిగి,—రక్షణతోబాటు రంగుకూడా యెక్కువ అవసరమో అక్కడంతా పాడుటకు తగినరీతిలో వుండేపద్ధతిని—ఏరి నిర్ణయించిన రకరకాలరంగులు జతచేయబడ్డవి. ప్రత్యేకముగా భ్రాంతికారకమైన మరుగుపూతలు పూయవలసిన బాధ్యతగల మిలిటరీ, సివిల్ అధికారము లకు—యీ రోజులలో—ముఖ్యముగా జెన్సోలాస్, ప్రత్యేకమైన ఉపయోగముతోకూడిన ఆకర్షణ కలిగివుంటుంది.

వివరములకు యీ క్రిందివిలాసానికి వ్రాయ ప్రార్థితులు :—

జెన్సన్ అండ్ నికొల్సన్ (ఇండియా) లిమిటెడ్
2 పేర్లీప్లేస్. కలకత్తా.

ఇండియా, బర్మా, సిలోనులకు లైసెన్సుదారులు (కోలాస్ ప్రాడక్ట్సు లిమిటెడ్‌వారితో జరిగిన ఒప్పందానుసారము)

జెన్సోలాస్ కామాఫ్లాజ్ పెయింట్



ఇదిగో... మేలుకో!
లేచి బయటికిరా!



కృష్ణన్ బాబు
ఉదయమున
లేచును

మీ కాబిధముగా లేదా? అప్పుడు మీలో ఏదో జబ్బుండును. మీ శరీరము క్రమము తప్పిపోనిచ్చితిరి. మూత్రపిండముయొక్క చురుకు తగ్గినది—కాలేయము మందముగా నున్నది—ప్రేగులకు పని అధికమైనది—కల్మషము మీ రక్తమునందు ప్రవేశించినది...అదే మిమ్ములను ఉదయములందు నిద్రమత్తుగా నుండునట్లు చేయును.

మీ అవయవములకు పటుత్వము కలుగజేయుడు. ఈ కల్మషములను రక్తము నుండి తరుముడు. ఇంతకు రెండురెట్లధికముగా పనిచేయు కృష్ణన్ గుణమును పొందుడు. మొదటిపని, ప్రతిదినము క్రమముగా మీ ప్రేగులలోని ఆహారమును శుభ్రపర్చును. రెండవపని, మీ మూత్రపిండములను శుభ్రపర్చును, మందమైన కాలేయ మునకు చురుకెక్కించును.

ఆరోగ్యమునకు, సత్తువకు సాధకమైన కృష్ణన్ నేడే ప్రారంభించుడు. ఒకటి లేక రెండువారములలో మీరు జవసత్వములతో గంతులువేసెదరు. అది చేయునది ఆ అనుదిన అల్పమోతాదేను!

బైకుల్లాలో నివసించుచున్న శ్రీ తనంతట తాను చౌకగాను, త్వరగాను వెన్నునొప్పులు యెట్లు పోగొట్టుకొన్నది చదువుడు.

"దాదాపు 4 మాసములు వెన్నునొప్పితో బాధపడుచుండెడివాడను. అప్పుడు ఆసుపత్రికి పోవలెనని గట్టిగా ఆలోచించుచుంటిని. కాని ఒక కృష్ణన్ ప్రకటన చూచి, దానిని వాడితిని. ఆశ్చర్యపడితిని. నేను నాల్గు మాసములనుంచి కృష్ణన్ వాడుచుంటిని. ఆ భయంకరబాధలనుండి విముక్తురాలనైతిని.

—శ్రీమతి బి. సి., బైకుల్లా, బొంబాయి.

కృష్ణన్ సాల్ట్సు

Kruschen Salts

ఇంటి పన్నుల హెచ్చుదల

గుడివాడ రేటుపేయర్ల అసమ్మతి

(స్వకీయవిలేఖరి)

గుడివాడ, జూన్ 2:— ఇదివరలో విధింపబడిన మ్యూనిసిపల్ పన్నుల భారముచేత నీ క్రుంగిపోవుచున్న రేటుపేయర్లు, ప్రస్తుతము మ్యూనిసిపల్ కమిషనరు జనరల్ రివిజన్ పేరిట విధించిన అధిక పన్నుల యెడల తమ అసమ్మతిని అసంతృప్తిని వెల్లడించుటకు మొన్నటిదినం రేటుపేయర్ల సంఘాధ్యక్షులగు శ్రీ నందివాడ రాజగోపాలంపంతులుగారి అధ్యక్షతన గాంధిపార్కులో గొప్ప బహిరంగ సభన జరిపి పడి సంవత్సరముల పైకాలములోగా అమలులోకి రాలేదనీ నీటి సరఫరా స్కీము నష్టపోవుచున్నదనీ ఆందుకు గాను విధింపబడుచున్న నూటికి 2½ పన్నును తీసివేయవలసినదిగ మ్యూనిసిపల్ కౌన్సిలులను కోరుచు తీర్మానించిరి. కౌన్సిలువారు యీ పన్నును తీసివేసేయెడల ప్రభుత్వమువారు అందుకు తమ అంగీకారము నొసంగవలెను. దీపముల ఖర్చును తగ్గించుటకు మార్గముల నన్వేషించి ప్రస్తుతమున్న నూటికి 4 రూ పాయీ పన్నును 2 కి తగ్గించవలసినదిగన మ్యూనిసిపల్ సరిహద్దులలోని మాగాణి భూములమీద, సాలు సరి ఆదాయముపై పన్ను విధించు ప్రస్తుతపద్ధతి శాస్త్రవిరుద్ధమైనదిగాన, ఆ విధానమును మార్చు కొని ప్రభుత్వమునకు నెల్లింపబడుచున్న పన్నుపైన విధింప వలెననియు, ఖాళీస్థలములపై పన్ను విధించుటలో కమిషనరు వారి ఉపయోగమునుగాని, అందలి ఆదాయమునుగాని, న్యాయమైన కిమ్మరుగాని గమనించక పన్నులు విధించినందున తిరిగి వానిని మదింపుజేసి పన్నును విధింపవలసినదిగ ప్రభుత్వము కమిషనరుకు వుత్తరు లాపంపవలెననియు కౌన్సిలువారు యీ పన్నును నూటికి 0-4-0 కు తగ్గించవలసినదిగను ప్రభుత్వమువారు తమకు పెట్టుకొన్న విజ్ఞాపన పర్యవసాన పర్యంతం ప్రస్తుతము జరుగుచున్న రివిజనును 'ఇంపోరింపే' వుత్తర్వు లాపగి ఆపుదలచేయవలసినదిగ కోరుచున తీర్మానము జేసిరి.

నెల్లూరు కాంగ్రెసుసంఘం

సి. ఆర్. ప్రచార ఖండన

నెల్లూరు, జూను 8:— నెల్లూరు జిల్లా కాంగ్రెసు కార్య సంఘ సభలో యీ క్రిందితీర్మానములు అంగీకరింపబడెను:—

అఖిల భారత కాంగ్రెస్ తీర్మానానికి విరుద్ధముగా, కాంగ్రెస్ ప్రతిష్ఠకు భంగముగా ప్రచారము సలుపుచున్న శ్రీ రాజగోపాలాచార్యులు, శ్రీ బులుసు సాంబమూర్తి గార్ల చర్యను యీసభవారు ఖండించుచున్నారు పిరిపై తన చర్య తీసుకొనవలసినదిగా అఖిల భారతకాంగ్రెస్ వర్కింగ్ కమిటీవారిని కోరుచున్నారు.

ప్రస్తుత దేశ పరిస్థితులనుబట్టి కాంగ్రెస్ ఎన్నికలు జరుపకూడదని సలహా యొసంగిరి. వెంకటగిరిలో జరుగు జిల్లా రాజకీయ మహాసభకు శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారిని అధ్యక్షుడుగా వుండవలసినదిగా కోరిరి. శ్రీ భోగరాజు పట్టాభిసీతారామయ్యపంతులుగారు నెల్లూరుజిల్లాలో ప్రచారము చేయవలసినదిగా కోరడమైనది. జిల్లాలో కాంగ్రెసు మెంబర్లను చేర్చు విషయమునుగూర్చియు ఆహారపదార్థముల నెక్కువగ పండించుటను గూర్చియు తీర్మానించిరి.

ఆంధ్ర విశ్వవిద్యాలయం సెనెటు యెన్నికలు

గుంటూరు శ్రీ కాం॥ కార్యదర్శి యీ క్రింది విధముగా ప్రకటించుచున్నారు. ఆంధ్రయూనివర్సిటీ సెనేటు స్థానమునకు త్వరలో యెన్నికలు జరుగనున్నవి. ఆ స్థానమునకు అభ్యర్థులుగా నిలువదలచిన స్థానిక సంస్థల సభ్యులు వారివారి ధరఖాస్తులు రు 10/-రుసుముతో సహా జిల్లాకాంగ్రెసు కార్యాలయము, తెనాలి, ఈ నెల 10 వ తేదీలోగా అందునట్లుగా పంపించ ప్రార్థితులు

బోర్డుఉన్నతపాఠశాల ప్రాతవిద్యార్థిసంఘంగూడూరు

పైసంఘ 9 వ వార్షికమహాసభ 7-6-42 తేది సా॥ 5.30 గంటలకు పై పాఠశాలభవన మునందు శ్రీ కొలం చంద్రరావు నాయుడు ఎం. ఏ. గారి అధ్యక్షతన జరుపబడును. కవితా కళాసభ బ్రహ్మశ్రీ బలిశేపల్లి లక్ష్మీకాంతకవిగారు, లలితకళలనుగూర్చి ఉపన్యసించుటకు దయతో అంగీకరించిరని కార్యదర్శి వ్రాయుచున్నాడు.

పాలకొండ తాలూకా కాంగ్రెసు సంఘం

అలహాబాదు తీర్మానముల బలపరచుట

రాజాం, జూన్ 2:— మొన్నటిదినం సాయంకాలం 4 గంటలకు రాజాం పట్టణ కాంగ్రెసు ఆఫీసులో శ్రీ పి. పుండరీకాక్షాచారిగారి అధ్యక్షతను పాలకొండతాలూకా కాంగ్రెసుసంఘ సాధారణ సమావేశం జరిగింది. ఈ క్రిందివారు ఏకగ్రీవంగా యెన్నుకొనబడిరి.

అధ్యక్షులు:— శ్రీ లింగం నారాయణరావుగారు.

ప్రధానకార్యదర్శి:— శ్రీ పి. సి. వెంకటసుబ్బారావుగారు.

సంయుక్త కార్యదర్శి:— శ్రీ పిట్టా జగ్గారావుగారు.

కార్యవర్గ సభ్యులు:— శ్రీ పి. పుండరీకాక్షాచారి, శ్రీ గేదెల సూరపునాయుడు, శ్రీ వారాడ రామచంద్రనాయుడు, శ్రీ భచిరి శిరన్నాయుడుగార్లు.

పిమ్మట అలహాబాదు కాంగ్రెసుసంఘ భేటీలో శ్రీమాన్ రాజగోపాలాచారిగారి పాకిస్థాన్ తీర్మానం ఓడిపోయినందులకు సంతోషము వెలిబుచ్చుచు, ఆమోదింపబడిన గాంధీ జగజ్జీవరాయణలాలుగారి తీర్మానమును బలపరచుచు, రాజకీయఖైదీలను, డిటెన్యూలను యెట్టి షరతులు లేక విడిచిపెట్టవలెనని ప్రభుత్వమును కోరుచూ, యెట్టి షరతులు లేక శ్రీకరుణాకరం సుబ్బారావు యమ్. ఎల్. ఏ. గారిపైన ప్రభుత్వం జారీచేయించినవిరబంధపుటుత్తరువు తొలగింపవలెనని కోరుచూ, రైతులు వరిని ఆహారదినుసులు పండించవలెనని కోరుచూ, వర్తకులు తమయిష్టానుసారం ప్రజలకు అబ్బంది కలిగేలాగు ధరలు పెంచినచూ, ప్రభుత్వోద్యోగులు యెట్టి తర్ఫీదు తీసుకోందులకు వారి చర్యలను గర్హించుచూ ఇందలగు తీర్మానములు యేకగ్రీవంగా ఆమోదింపబడెను. (స్వ. వి.)

ఆంధ్రలా కాలేజి

గుంటూరు న్యాయవాదిసంఘపు విజ్ఞప్తి

(స్వకీయవిలేఖరి)

గుంటూరు, జూను 4:— నిన్న సాయంకాలము గుంటూరు న్యాయవాది సంఘపు సాధారణ సమావేశము శ్రీయుత టి. నాగభూషణంగారి అధ్యక్షతన క్రింద జరుపబడి, ఈక్రింది తీర్మానము ఏకగ్రీవముగా ఆమోదింపబడెను.

ఈ గుంటూరు న్యాయవాది సంఘపువారు, ఆంధ్ర విశ్వవిద్యాలయపు అధికారవర్గపువారిని, ఈ పట్టణములో "లా" సంబంధమైన విద్యను, త్వరలో యేర్పరచవలెనని కోరిరి. త్వరలో "లా" కాలేజి గుంటూరులో యేర్పరచవలెనని కోరిరి.

ఆంధ్రయూనివర్సిటీసెనెటు యెన్నికలు

కడపజిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులు పిట్లు వ్రాయుచున్నారు:—

కడపజిల్లా, ఆంధ్రయూనివర్సిటీ సెనేటు సభ్యుడగు శ్రీ కె. బాలనారాయణరెడ్డిగారి స్థానము ఖాళీఅగును కనుక ఆ స్థానమునకు యెన్నిక జరుగనున్నది. గవర్నమెంటువారు నామినేషన్ పంపుటకు 10-6-42 తేదీ (సాయం 4 గంటలు) కడపటి దినముగా ప్రకటించియున్నారు. కనుక కడపజిల్లాలోని కాంగ్రెసుపార్టీ లోకలుబోర్డు సభ్యులలో ఈ స్థానమునకు పోటీ చేయదలచువారు వారి నామినేషను పత్రములను "జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు, కడప" అని, 9-6-42 తేదీ సాయంత్రం 6 గంటలలోగా చేరునటుల పంపుకొనవలెను.

"జిల్లా కాంగ్రెసు కార్యవర్గము ఇంతకు ముందు ప్రకటించినరీతిగా 12-6-42 తేదీన గాక, 10-6-42 తేదీన ఉదయం 8 గంటలకు కడపలో సమావేశమగును. కనుక సభ్యులందరు తప్పకరావలెను."

కదిరిలో హైస్కూలు యేర్పాట్లు

కదిరి, జూను 2:— కదిరిలో సమగ్రమైన ఒక హైస్కూలు నేర్పరుచుట కిప్పుడు నిర్ధారణచేయబడెను. దీనికి కావలసిన స్థలమును జనాబు సదుల్లా ఖాసింసాహెబు బహాదరుగారు వుచితముగా స్థలము నిచ్చారు. విద్యాశాఖవారు నిర్ణయించిన కొలతలప్రకారం ఆ స్థలములో భవనములు కట్టించబడెను. నిర్మాణసంఘంవారి కోరిక ప్రకారము పౌరులందరు కావలసిన ధనమునంత సమకూర్చారు. అధికారుల అనుమతిపత్రం నేడో రేపో వస్తుంది. దీనికి అనుబంధంగా ఒక హాస్టలుకూడా వుంటుంది ఇండియాలో విద్యావిషయములో అధికమైన అనుభవముగల గడంకనుగ్రీనులికు ఎం. ఏ. (ఆక్సను) గారి పరిశీలన కింద యీ హైస్కూలు పని చేస్తూవుంటుంది. (ఓ.వి.)

ఫోర్టు సెంటు జార్జి గెజిటు

(2—6—42)

హోమ్ డిపార్టుమెంటు

ఈ క్రిందివారు ఆయా నామముల కెదురుగా తెలుపబడిన స్థలములందు గౌరవ పెంచి మేజిస్ట్రేటులుగా నియమింపబడిరి.

శ్రీయుతులు వి. వెంకటేశ్వరరావు, వి. పిచ్చయ్యశ్రేష్ఠి, ఆబ్దుల్ అజీజ్ సాహెబు, యల్. రాఘవయ్య, యస్. వీరయ్యగార్లు ఒంగోలు, గుంటూరుజిల్లా.

శ్రీ బి. నరసింగప్ప, శ్రీ ఆర్. సత్యనారాయణశెట్టిగార్లు కోట్టూరు బళ్లారిజిల్లా.

శ్రీ రాజారామసింగు, హుసేను పీర్ సాహెబు, యం. బసవనగౌడుగార్లు కమలాపూరు, బళ్లారిజిల్లా. శ్రీ డి. సత్యనారాయణరాజుగారు, అనకాపల్లి.

జుడిషియలు

శ్రీ సి. నారాయణస్వామి మొదల్యారుగారు తిరువణ్ణామలై, జిల్లామునసబు అమలాపురం సబ్‌కోర్టు తాత్కాలిక సబార్డినేటు జడ్జిగా నియమింపబడిరి.

ఏ. యం. ఆర్. డేవిడ్‌గారు శ్రీవిల్లిపుత్తూరు జిల్లాముసబు రాజమహేంద్రవరం సబుకోర్టు తాత్కాలిక సబార్డినేటు జడ్జిగా నియమింపబడిరి. శ్రీ యం. బలరామరెడ్డిగారు ఆచ్చట ప్రధానజడ్జిగా నుందురు.

మదరాసు రేడియో

ఆదివారం, జూను 7

కార్యక్రమ వివరాలు

వార్తలు

(211, 41.27, 60.98 మీటర్లు.) అరవం వార్తలు. ఉద. 7-20 గం. మధ్యా. 2-0 గం సాయం. 6-35 గం. తెలుగులో వార్తలు ఉద. 7-30 గం. మధ్యా. 2-5 గం, సాయం. 6.25 గం. ఆంగ్లమున వార్తలు. ఉదయం. 10-0 గం. మధ్యా. 1-30 గం. సాయం 6-0 గం. రాత్రి. 9-20 గం. వాణిజ్యవార్తలు. రాత్రి. 7-15 గం. స్థానికవార్తలు. రాత్రి 10-15 గం. బి. బి. సి. కార్యక్రమం. 11-30 గం. నుండి 10-0 గం.

సంగీతం

జే. వి. రాఘవన్, ఆర్. బి. లక్ష్మీదేవి యద్యుచ్ఛకి రికార్డులు. ఉద. 8-30 గం. ఎ. ఐ. ఆర్. వాద్యగోష్ఠి. మధ్యా. 2-30 అల్పకం, కమల (గాత్రం). సాయం. 4-0 గం రాత్రి 7-45 గం. ద్వారం నరసింగరావు (ఫిడేలు) సాయం. 5-0 గం. రాత్రి. 9-30 అక్రూర, తమిళనాటకం. సాయం. 6-45 గం. శ్రీ రామమూర్తి (గాత్రం) రాత్రి 8½ గం

ప్రసంగాలు

పిల్లలకై కార్యక్రమం (తెలుగు) మధ్యా 1-0 గం. యుద్ధగతి సాయం. 6-15 గం. పదులుబాడి 6-10 గం. యూనివర్సిటీలకై ప్రసారం రాత్రి 7-0 గం. ఏ. ఏ. నాయర్ గారిచే ఆంగ్లమున యుద్ధవార్తల విమర్శ రాత్రి. 9-0 గం.

గ్రామఫోను రికార్డులు

ఉద. 7-0 గం; 7-40 గం; 8-10 గం; 11-30 గం; మధ్యా. 1-35 గం; 2-10 గం; సాయం. 4-30 గం; 5-45 గం.

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, జూన్ 5:— బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపువేళకు ధరలీ క్రిందివిధముగా ఉన్నవి:—

		రూ. అ. పై
బ్రోచ్	(జూలై-ఆగస్టు)	196 8 [illegible]
ఛమ్రా	(జూలై)	175 0-0
బెంగాల్	(జూలై)	161-0-0
బ్రోచ్ అత్యధికధర	(జూలై-ఆగస్టు)	197-4-0
,, అత్యల్పధర	(జూలై-ఆగస్టు)	187-8-0

మూడిధర నిలుకడతో ప్రారంభమై చేరంబల్ల కొంత హెచ్చి తరువాత మళ్లీ తగ్గి స్థిరంగా ముగిసెను.

బంగారు వెండి ధరలు

బొంబాయి, జూన్ 5:—

టంకశాలబంగారు తయారు తు 1-కి	48-11-0
మొదటి వాయిదా (డ్యూటితో)	48-10-0
రెండవ వాయిదా ,,	
వెండి 100 తులములకు తయారు	80-5-0
మొదటి వాయిదా (డ్యూటితో)	77-13-0
సవరను 1-కి	87-8-0

ఎప్పటికప్పుడు హాజరు ¼% వడ్డీ

బొంబాయి పంటలు

బొంబాయి, జూన్ 5:— గోధుమల మార్కెటు మూయబడెను.

అవిసెగింజలు	(సెప్టెం)	రూ 7-18-8
వేరుసెనగలు	(ఆగస్టు)	రూ 55-15-0

(ఆ. ప్రె)

కాంగ్రెసు వర్కరుల బ్రెయినింగు శిబిరము

అలహాబాదు, జూను 5:— సంయుక్తరాష్ట్రాల రాష్ట్రీయకాంగ్రెసు సంఘము వారి నిర్ణయము ప్రకారము కాంగ్రెసు వర్కరులకు సివిలు డిఫెన్సు ప్రథమచికిత్స, మంటల నార్పుట మొదలైన వాటిని నేర్పుటకు అలహాబాదులో ఆనంద భవనమునకు సమీపములో యీవారములో ఒక బ్రెయినింగు శిబిరము ఏర్పరచబడును. హిందూస్థాను సోషలిస్టు పక్షమునకు చేరిన పండిత శ్రీరాంగారు మొదలైనవారు బ్రెయినింగునకు నేర్పుతారు. ఈశిబిరములో చేరదానికివచ్చినవారి సభలో నిన్న జవహర్‌లాలుగారు వుపన్యసించారు.

పండిత పంతుగారి ఆరోగ్యము

నయినిటాలు, జూన్ 5:— పండిత గోవిందవల్లభ పంతుగారికి క్రమక్రమంగా ఆరోగ్యము కలుగుతూ వుంది: జ్వరం పూర్తిగా తగ్గిపోయింది.

విదేశధరలు

లండను వెండి బంగారు

లండను, జూన్ 5:—

	కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	23-1/2	23-1/2
వాయిదా	23-1/2	23-1/2
బౌన్సుబార్ బంగారు పౌ.	8-9-0	8-8-0

లండను స్టాక్ మారకము

లండను, జూన్ 5 —

	కడపటిధర	నేటిధర
కూపాయిపత్రములు	3½% పౌ 62/-	62/-
కాన్‌సోల్సు	2½% 82-1/2	82-9/16
రక్షణలోను	3½ 107-1/4	107-1/4
యుద్ధపత్రములు	3½ 105-1/16	105-1/16
పండింగులోన్	4% 115/-	115/-
కన్వర్టిబాండ్లు	4% 114-3/8	114 3/8
వార్టర్డ్ బ్యా॥ ఐ. ఎ. & సి,	6-3/8	7/-
ఈస్టరను బ్యాంకు	పౌ 4-1/8	4-1/8
హాంగ్ కాంగ్ స్యాంగే బ్యాంకు	57½	58/-
నేటివల్ బ్యాంకు ఆఫ్ ఇండియా	28⅞	28⅞

లండను మారకము

లండను, జూన్ 5:—

పంతెమీద	కడపటిధర	నేటిధర
లండను-న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
,,	4.03½	4 03½
,, మాడ్రిడ్	40.5	40.5
,, మాంట్రియల్	4.43/4.47	4.43/4.47
,, బరక్	17.3/17.4	17.3/17.4
,, బొంబాయి(బో)	1/5-31/32	1/5 31/32
,, బొంబాయి (వి)	1/6-1/32	1/6-1/32

న్యూయార్కు దూది

న్యూయార్కు, జూన్ 5 —

	గురువారము క్లోజింగు	శుక్రవారము క్లోజింగు
జూలై	18 56/18.57	18.40/18.41
అక్టోబరు	18.86/18.86	18.70/18.71
డిసంబరు	19.01/19.02	18.85/18.85
జనవరి	19.08/19.08	18.93/18.93
మార్చి	19.20/19.21	19.05/19.05
మే	19.31/19.31	19.15/19.15
మధ్యరకము హాజరు	20.10	19.93
July (Highest)	18.66 at 10.00	
,, (Lowest)	18.40 at 15.00	

న్యూయార్కు మారకం

న్యూయార్కు, జూన్ 5:— చెనకటి ముగింపు నేటి ముగింపు

టి. టి. న్యూయార్కు లండనుమీద 4.03¾ 4 03¾

మదరాసు ధరలు

వేరుసెనగ

చెన్నపురి, జూన్ 6

(581 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)	
మెషిన్‌పప్పు ఆఫీసురకం	35-8-0 36-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) బెల్ చెక్కురకం	76-0-0
ఎక్సెల్లర్	82-0-0 83-0-0
టెంకాయనూనె 38 పౌనులుగల డబ్బా 1-కి	11-0-9
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సెల్లరు ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం	112-0-0

చక్కెర

ప్యారీ యస్. ఓ. ఆర్	
నెల్లికుప్పం (విక్రేతలు)	33-0-0
మదరాసు మండిధర	38-0-9

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ

హెడ్డాఫీసు: ఏలూరు.

శాస్త్రోక్తమైన, గుణవంతములయిన సమస్త ఆయుర్వేద ఔషధములు యుద్ధపూర్వపు ధరలకు విక్రయించబడును.

కేటలాగు ఉచితము.

గర్భ బహిష్టు

నివారణకు, దంపతి—నలు, వారి లేకుండా, నిశ్చయముగా పనిచేయును. స్వస్థతముగా అవుటకు రు. 4-4-0. తాత్కాలికముగా 6 మాసములకు రు. 1-4-0. స్రావము, సులభమయిన ప్రసవము. 24 గంటలలో పూర్తిస్రావము. వెల రు. 2-5-0. కాంట్రాక్టుకుడ తీసికొనవచ్చును. రిజిస్టర్డు మార్కు కరపత్రమును చూడుడు. జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

KAVIRAJ M. KAVYATIRTHA (Jalpaiguri) Branch:70, CORNWALLIS ST., Calcutta.

క్రొత్త జీవితము

అతిమూత్రవ్యాధుల నుండి విముక్తి

అతిమూత్రవ్యాధిని పోగొట్టు యీక్రొత్త విధానమువల్ల కొలదికాలములోనే, సంవత్సరములకొలదిగా అనుభవించిన బాధను మర్చిపోదురు. డయాబెటిక్, 20 వ శతాబ్దపు గొప్ప పరిశోధన. అది సుప్రసిద్ధవైద్యులచే ఆమోదింపబడినది. తారతమ్యగరిమను (Specific Gravity) సమపరచి, ఇంజక్షనులు, పథ్యము, ఉపవాసము మొదలైనవి అవసరము లేకుండ చక్కెరను తగ్గించును.

అన్నిచోట్లను మంచి కెమిస్టువద్ద దొరకును.

DIAMELIN FOR DIABETES

పో. బాక్సు నెం. 57, ఢిల్లీ.

లోకల్ డిస్ట్రిబ్యూటర్సు: అప్పా అండ్ కో, యెస్ ప్లనేడ్, మద్రాసు.

(కోరినవారికి క్యాటలాగు ఉచితము)

ఆరోగ్యము, భాగ్యము ఐశ్వర్యములకు రాచబాట

కామశాస్త్ర

ఉచితముగా పంపబడును. వ్రాసికొనుడు.

ఆతంకనిగ్రహ ఫార్మసీ

26, బ్రాడ్వే, మద్రాసు.



వేసవికాలపు కాలి బాధలకు

ప్రతిరాత్రీ జాంబక్ రుద్దండి

వేసంగి మీపాదములకు చాల శ్రమకల్పించును. ఉబ్బుట, నొప్పులుండుట సంభవించును. ప్రతిరాత్రి జాంబక్‌తో మర్దించి మీపాదములను బాధారహితంగా చేసుకొనండి. జాంబక్‌లో గల శుద్ధిచేసిన మూలికల తైలము చర్మములోనికి ఇంకి నొప్పినిమంటనునివారించును. కాలి పగుళ్లు వెంటనే తగ్గిపోవును. వెల ఒకరూపాయి లేక రూ 2-4-0. సబ్బు రు 1/- పౌడరు రు 1/- అందరి మందుల వ్యాపారస్తుల వద్ద దొరకును.

ఏజంట్లు:

మెసర్సు దాదా అండ్ కో, పి. టి. మద్రాసు.

జాంబక్ తైలము ఎప్పుడూ వాడండి.

ZAM-BUK

ఇందు జంతువుల కొవ్వు చేరలేదు.

పైత్యపు తలనొప్పిగాని

విరేచనబద్ధకముగాని ఎక్కువగా ఆమ్లము (ఆసిడ్) కూడుటవలని దోషములు

సాధారణముగా ప్రతివారును అజీర్ణముచేతను, పైత్యపు తలనొప్పిచేతను, పసరువ్యాధుల వల్లను విరేచన బద్ధకమువల్లను బాధపడుదురు. కడుపులో విశేషముగా ఆమ్లముకూడుటవలన ఈబాధలు కలుగును. మనము తిను మసాలాపదార్థములు, మిఠాయిమొదలైన వాటివల్ల కడుపులో ఆమ్లము యెక్కువగా కూడి జీర్ణకోశపు పనులకు అడ్డు కలిగించును. ఈ ఆమ్లము భోజనపదార్థములను పుల్లపరిచి వాయువుగామార్చి విరోచనబద్ధకము కలిగించుచున్నది. కడుపులోచేరిన ఈ ఆమ్లమును విరిచివేయుటలో ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియాను మించిన మంచి ఔషధము వేరొకటి లేదని డాక్టర్ల అభిప్రాయము. ఒక గ్లాసునీళ్లలో రెండు టీస్పూనుల మందును కలిపి త్రాగినయెడల, వెంటనే పేర్కొనియున్న ఆమ్లమును అణచి బాధను నివారించును. ఈ దివ్యమైన ఆమ్ల నివారిణి అంత్రములపై సున్నితముగా పనిచేయుటకు కూడా ఉపయోగపడును. జీర్ణకోశమును చక్కపరిచి ఆరోగ్యమును కలిగించును.

నేడే ఒకసీసాను కొని వాడి చూడుడు. కాని, అసలైన ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా నీలి కాగితములచే చుట్టబడిన నీలి సీసాలలో అమ్మబడుచున్నదని గ్రహింపుడు.

ప్రతిసీసాతోను ఉపయోగముల వివరములు కలవు.

మాత్రలు కూడా:-అజీర్ణము ఆకస్మాత్తుగా కలిగిన యెడల చప్పున వాడుటకుచేత తీసుకొని పోవిలగునట్లుగా.

ఫిలిప్సు

మిల్కు ఆఫ్ మెగ్నీషియా ఆమ్లమును విరిచి విరేచనమును కలుగజేయుమంచు.

M 4 V



BY APPOINTMENT TO THE LATE KING GEORGE V.

మిక్కిలి చక్కని సామగ్రితో హిందూదేశీయుల కొరకు ఇండియాలోనే తయారైనది. 39 సం॥ల అనుభవముతో అతి నిపుణముగా చేయబడిన

పక్క షాలిమార్ సరుకు

Shalimar పెయింటు కలరు వార్నీషు కంపెని లిమిటెడు

పోస్టు బాక్సు 136, మదరాసు

ఏజంట్సు: మెసర్స్. శ్రీపాద నరసింహారావు బ్రదర్స్, కాకినాడ, బెజవాడ, విశాఖపట్నము, అండ్ పాలకోల్.

7 & 14 పౌనులు డబ్బాలులోను 28 & 56 పౌనులు డ్రమ్ములలోను దొరకును

SP 57

నిరుద్యోగులగు ఆంధ్ర కాందిశీకులు

కుటుంబ అలవెన్సులు యివ్వాలని ప్రొ. రంగాగారు కోరుట

న్యూఢిల్లీ, జూన్ 5:—

ప్రొ. యన్. జి. రంగాగారు గౌ॥యం. యస్. ఆసేగారిని, కార్యదర్శి బాజ్పాయ్ గారిని సందర్శించి బర్మాకాందిశీకులు నిరుద్యోగులగు ఆంధ్ర కాందిశీకులకు కుటుంబాల అలవెన్సులు వ్యక్తిగత మగు అలవెన్సులు యివ్వాలని కోరిరి. ఈ కాందిశీకులకు నివాసములు ఉద్యోగాలు దొరకక వారు విశేషంగా బాధలకు లోనగుచుండేవిషయమును కూడా శ్రీ రంగాగారు తెలియపరచిరి.

కాందిశీకులకు సహాయం చేసేవిషయమై ఆలోచించి నిర్ణయాలు గావించుటకు బర్మా కాందిశీకుల మహాసభ ఆంధ్రదేశంలో జూన్ 20 వ తేదీ ఆ ప్రాంతమున ప్రొ. రంగాగారు సమావేశపరుప నుద్దేశించియున్నారు.

ప్రొ. రంగాగారు యీవారాత్రి ఢిల్లీ నుండి నిడుద్రోలుకు వెళ్తారు.

ఉత్కళ అసెంబ్లీ సభ

వెంటనే జరుపగోరుట

అసెంబ్లీ కాంగ్రెసుపార్టీవారు 21 మంది గవర్నరుకు లేఖ నంపుట

కటకు, జూన్ 5:—

ఉత్కళ అసెంబ్లీసభను వెంటనే జరుపగోరుతూ ఉత్కళ అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ సభ్యులు 21 మంది గవర్నరుకు యీలాగు ఒక వుత్తరమును వ్రాశారు. "ఉత్కళ రాష్ట్రంలో యిపు డేర్పడినట్టిన్నీ యిటుపైన త్వరలోనే యేర్పడనున్నట్టిన్నీ పరిస్థితుల విషయములో దొరతనవారవలంబిస్తున్న పద్ధతులనుగురించి చర్చించుటకు వెంటనే అసెంబ్లీసభను జరపవలెను. సభ్యులలో సాధుచరణదాసుగారు రాజీనామా నిచ్చుటవలనను కినయిసమాలుగారు మృతినొందుటవలనను ఖాళీఅయిన రెండుస్థానములకూ ఇద్దరు సభ్యులను యెన్నుకొనుటకు వెంటనే బైఎలక్షనులు జరుపవలెను."

ఢిల్లీ ఒడంబడిక భంగం

"సేవనలు హెరాల్డు" వైచర్య నిరసింపబడుట

నాగపూరు, జూను 5:—

సంయుక్తరాష్ట్రప్రభుత్వం రాష్ట్రపత్రికాసహకార సంఘమొసగిన సలహాను పూర్తిగా నిర్లక్ష్యంచేసి సేవనలు హెరాల్డు పత్రికపై చర్యనుతీసికొన్నందుకు నిరసనము దెలుపుతూ మధ్యరాష్ట్రము బీరారు పత్రికా సలహాసంఘం యీవారాళ ఒక తీర్మానమును గావించెను. ఇండియాప్రభుత్వము పత్రికా సంపాదకులు చేసుకొన్న ఒడంబడికకు యీ చర్య భంగమనికూడా కమిటీవారు అభిప్రాయం దెలిపిరి. సేవనలు హెరాల్డుపత్రిక ధరావతును వశపరుచుకొంటూచేసిన ఉత్తరవును సంయుక్తరాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకొనవలె ననికూడా తీర్మానం కోరినది.

సేవనలు హెరాల్డుపత్రికకు ధనసహాయం చేయాలని సంపాదకుల సభాధ్యక్షుడు చేసిన సూచనను యీ సంఘంవారు ఆమోదిసూ సేవనలు హెరాల్డు పత్రిక సెక్యూరిటీ మొత్తం భర్తీ చేయటానికి రాష్ట్రపత్రికలు ధనసహాయంచేసి సానుభూతి జూపాలని కోరియున్నారు. స్థానికపత్రికల సానుభూతి చిహ్నముగా రూ. 105 విరాళమును శ్రీ కే. పి. నారాయణన్ గారు సేవనల హెరాల్డుపత్రికకు పంపిరి.

"ప్రతాప్ పత్రిక"కు మందలింపు

కాన్పూరు, జూన్ 5:—

ఆక్షేపణీయమైన విషయాలను ప్రతాప్ పత్రికలో ప్రచురించరా దంటూ హెచ్చరిస్తూ నొక ఉత్తరవు సం॥ రా॥ ప్రభుత్వ ప్రధానకార్యదర్శినుండి పత్రిక సంపాదకులైన శ్రీ హెచ్. యస్. విద్యార్థి గారికి అందజేయబడెను.

విరమింపబోతున్న కిసాన్‌సభాధ్యక్షుని అరెస్టు

పాట్నా, జూను 5:

శ్రీ అవధేశ్వర్‌ప్రసాదసిన్హాగారు, విరమింపబోతున్న అఖిలభారత కిసాన్ సభాధ్యక్షుడు యీవారాళ సాయంత్రం ముజఫర్పూరులో అరెస్టుచేయబడిరి. కిసాన్‌సభ ముజఫర్పూరులో రేపు జరుగుటకు ఏర్పాట్లు జరిగియున్నది. శ్రీ సిన్హాగారు ఆక్షేపణీయమైన ప్రసంగ చేసినందుకు అరెస్టు చేయబడిరి.

బహు భార్యాత్వం

రద్దు చేయు సూచన

రావుకమిటీవారి బిల్లు

న్యూఢిల్లీ, జూన్ 2:—

వివాహమునకు సంబంధించిన హిందూ ధర్మశాస్త్రమును క్రోడీకరించుటకై ఒక బిల్లు ఇండియా గజెట్టులో ప్రకటింపబడినది. ఈ బిల్లును సర్ బి. ఎన్. రావుగారి హిందూలా కమిటీవారు తయారుచేసిరి. ఈ బిల్లు ననుసరించి వివాహము సంస్కారము గానున్న సందర్భములలో సైతము ఏకపత్నీవ్రతము విధియైయున్నది.

కమిటీవారు తమ వివరణములో ఈక్రింది విధముగా చెప్పుచున్నారు:— వివాహమునకు సంబంధించిన సమగ్ర శాసనములో యిప్పుడు మేము ఒక అధ్యాయమును మాత్రమే వ్రాసితిమి. ఈ అధ్యాయము వివాహము జరుపు తంతుకుమాత్రమే సంబంధించి యున్నది. ఈ ప్రథమాధ్యాయము ప్రజలకు అంగీకారముగా నున్నయెడల వివాహానంతరము ఉత్పన్నమగు పుత్రులు, విధులు, వివాహవిచ్ఛేదము, భరణము, భార్యకు నివాసమేర్పరుచుట మున్నగు విషయములను తక్కిన అధ్యాయములలో వివరించెదము. మొదటి అధ్యాయము ప్రజలకు అంగీకారమగునా, కాదా యను విషయము స్పష్టమగువరకు ఈ విషయములను మేము సరిగా వ్రాయజాలము. ఒక్క ఉదాహరణ నిత్తును. ఏకపత్నీత్వ మేప్రజామోదము బడయునో (బడయునవే మా యుద్దేశ్యము) ఒక భార్యను విడిచిపెట్టి రెండవ భార్యను చేసుకొను సందర్భములలో భరణమునకు, ప్రత్యేక నివాసమునకు యేర్పాటు చేయవలసిన అవసర ముండదు. ఏకపత్నీత్వము ప్రజల కంగీకారము కానిచో యిట్టి యేర్పాటులు చేయు టవసరమగును గనుక మేము ప్పుడు వ్రాసిన అధ్యాయమునందలి పరతులను ప్రజాభిప్రాయమునకు పంపవలెనని కోరుచున్నాము. తరువాత మేము యితర అధ్యాయములను వ్రాసెదము.

రెండువిధములైన వివాహములు

హిందూవివాహములలో "వివాహ సంస్కారము"ని సివిల్ వివాహ"మని రెండువిధములైన వివాహములు కలవు. ఈవివాహములకు విభక్షణ చూపుటయే బిల్లుయొక్క ఉద్దేశ్యము. ఈ వివరముల నీపేర్లతో పిలవక పోవచ్చును. కాని, ఈ రెండు విధములైన వివాహములు బాగవతకే అమలులోనున్నవి. వివాహసంస్కారమనగా హిందూవిధులననుసరించి జరిగినవి వివాహములు. సివిల్ వివాహమనగా 1872 సం॥ పు స్పెషల్ మ్యారియేజ్ ఆక్టు ననుసరించి రిజిస్ట్రీయయెడుట జరిగిన వివాహములు.

హిందూ విధుల ననుసరించి జరుగు వివాహముల విషయమై బిల్లు ఒక ముఖ్యమగు మార్పు గావించు చున్నది. బహుభార్యత్వమును రద్దు చేయుట యే ఈ మార్పుయొక్క ఉద్దేశ్యము. ఇందువిషయమై కమిటీవారిట్లు చెప్పుచున్నారు:—

"ప్రస్తుతము న్యాయస్థానములలో అమలులోనున్న న్యాయశాస్త్రమును యిది మార్పివేయుచున్నను నిజముగా నిది ప్రాచీన హిందూ న్యాయశాస్త్రమునందలి ఉత్తమ ధర్మములను పునరుద్ధరించుచున్నది. భార్యాభర్తలు అమరణాంతము పరస్పరానురాగముతో, ఒండొరుల నెడబాయకుండ, నీతి తప్పకుండ నుండవలె నని మనధర్మశాస్త్రము విధించుచున్నది. ఇప్పుడు హిందువులలో నత్యధికసంఖ్యాకులు ఏకపత్నీవ్రతమునే ఆచరించుచున్నారు.

మెయినుగారు వ్రాసిన హిందూలా కు సంపాదకుడుగా నుండిన శ్రీమాన్ శ్రీనివాసయ్యంగారి అభిప్రాయమును కమిటీవారు పుల్లేఖించుచున్నారు. "హిందూ ధర్మశాస్త్రమునుండి బహుభార్యాత్వమును తొలగింపవలసిన సమయము వచ్చినది" అని న్యాయశాస్త్రమునందు నిధియైన అయ్యంగారు వ్రాసియుండెను. గత సంవత్సరము తాము పంపిన ప్రశ్నావళికి ప్రత్యుత్తరము నిచ్చినవారిలో నధికసంఖ్యాకులు బహుభార్యాత్వమును తొలగించుటకు అనుకూలముగానుండిరని కమిటీవారు తెలుపుచున్నారు. సౌమ్యమైన జాతికి మూలకందమైన స్త్రీలకు న్యాయము కలుగజేయని యేవివాహము సంతృప్తికరము కాజాలదు. యీ కారణముచేత హిందూవిధుల ప్రకారము జరుగు వివాహములలో సైతము ఏకపత్నీవ్రతమే విధిగా నుండవలెనని మేము శాసించియున్నాము." అని కమిటీవా రనుచున్నారు.

సివిల్ వివాహములో విపరీతము

"సివిల్ వివాహవిషయమున, స్పెషల్ మారియేజ్ ఆక్టులోని పరతులలో చాలవరకు మేము యథాప్రకారముంచితిమి. కాని చాల విపరీతముగా నున్న ఒకయేర్పాటునుమాత్రం మేము తొలగింప ప్రయత్నించితిమి. అదియేదన, 1928 సంవత్సరములో సవరింపబడిన స్పెషల్ మ్యారియేజి ఆక్టులో హిందూమతము నవలంబింపని స్త్రీపురుషుల వివాహమునకు యేర్పాటు కలదు. (2) హిందూమతము నవలంబించు స్త్రీపురుషుల వివాహమునకు కూడ యేర్పాటు కలదు. బ్రహ్మమతావలంబులు 'ఏ' ప్రావిజనుక్రింద తాము హిందూమతస్థులు కానట్లు ప్రమాణము గావించి వివాహము చేసుకొన్నను వారసత్వ విషయమున వారు హిందూ న్యాయశాస్త్రమునకు లోబడియుండవలసినదే యని కోర్టులు నిర్ణయించినవి. తాము హిందూ మతస్థులు కారని వివాహము చేసుకొనువారు గావించిన ప్రమాణము ఒక్క వివాహమునకు సంబంధించినదిగా తలపబడుచున్నది. కాని హిందువులు ఆక్టువందలి 'బి' ప్రావిజనుక్రింద, తాము హిందూమతస్థులే యని ప్రమాణము గావించి వివాహము చేసుకొన్నప్పుడు 24 సెక్షను ననుసరించి వారసత్వ విషయమున వారికి హిందూ న్యాయశాస్త్రము వర్తింపదు. ఇండియన్ సక్సెషను ఆక్టు వర్తించును ఈ అసందర్భమును బిల్లు తొలగించుచున్నది. పైని ఉదాహరింపబడిన 24 సెక్షనునందలి పరతులను కమిటీవారు బిల్లులో చేర్చుటలేదు.

వర్ణాంతర వివాహముల విషయము, సగోత్రీకుల వివాహవిషయము తాము జాగ్రత్తగా విచారించితిమని కమిటీవారు చెప్పుచున్నారు. ఇంజంక్షనులద్వారా ఈ వివాహములు నాపవచ్చునుగాని వివాహములు పూర్తియైన తరువాత నవి క్రమమైనవా కావాయని ప్రశ్నింప వీలులేదని కమిటీవా రనుచున్నారు.

పాలీవాలుగారి అరెస్టు

సంయుక్తరాష్ట్రాల రాష్ట్రీయ కాంగ్రెసుసంఘం అధ్యక్షుడు

ఆగ్రా, జూన్ 6:—

సంయుక్తరాష్ట్రాల దొరతనంవారి వుత్తరువుప్రకారము పోలీసువారు సంయుక్తరాష్ట్రాల రాష్ట్రీయ కాంగ్రెసుసంఘం అధ్యక్షుడైన శ్రీ కృష్ణదత్త పాలీవాలుగారింటికి వచ్చి వారిగృహమును సోదాచేశారు. కొన్ని కాగితాలను తీసుకొనిపోయారు. పాలీవాలుగారిని అరెస్టుచేశారు.

శంకరరావు దేవుగారు

కాంగ్రెసు వర్కరులసభలో వుపన్యసించుట

బొంబాయి, జూను 5:—

నేడిక్కడ కాంగ్రెసువర్కరుల సభ జరిగింది. భారతకాంగ్రెసు కార్యసంఘసభ్యుడు శంకరరావు దేవుగారు రీసభలో వుపన్యసిస్తూ యీలాగు చెప్పారు. "ఈయుద్ధంలో రష్యా చీనాదేశాలకు సంబంధంవున్నది. ఈ రెండు దేశాలపట్లను భారతీయుల కర్తవ్యధికమైన పాను భూతి వున్నది. గనక యిది భారతప్రజల యుద్ధమని చెప్పడానికి వీలులేకుండా వున్నది. జపానువారు గాని మరేదేశమువారైనా గాని మనదేశముమీదికి యుద్ధానికి వస్తే వారితో యుద్ధముచేయడానికి కాంగ్రెసువారు సిద్ధముగానే వున్నారు గాని బ్రిటను దొరతనమువారి ఉత్తరువుల ప్రకారము శత్రువులతో పోరాడుటకు కాంగ్రెసువారంగీకరించజాలరు.

అట్లాంటిక్‌లో నౌకావిఘాతములు

వాషింగ్టను, జూన్ 5:—

అట్లాంటిక్‌లో మధ్యరకం సైజు వర్తకనావలు ఒకటి డచ్చివారిది, ఒకటి నార్వేవారిది. ఒక శత్రుజలాంతర్గామిచే టార్పెడో చేయబడిన వని నౌకాశాఖవారు ప్రకటించిరి.

ఆ రెండునావలలో మిగిలినవారి పైన పిరంగిగుండ్లు ప్రయోగింపబడినవి. నార్వేజియను నావలోని వారిపైన జలాంతర్గామి నుండి తుపాకులు ప్రయోగింపబడినవి. ఆ రెండునౌకానావలలో కడకు మిగిలినవారందరను తూర్పుకోస్తాలో ఒకచోటను దిగిరి.

నిహారేందుదత్తుగారు

కలకత్తా, జూను 5:—

బెంగాలు అసెంబ్లీ సభ్యుడును బెంగాలు ప్రోగ్రెసు కొయలిషను పార్టీకార్యదర్శియునూ అయిన నిహారేందుదత్తుగారు గాంధి మహాత్ముని తో మాట్లాడుటకు మందువారములో సేవాగ్రామము వెళ్లారు.

అమెరికా నిపుణుల నివేదిక

ఇండియా ప్రభుత్వసభ్యుని అభిప్రాయం

న్యూఢిల్లీ, జూన్ 5:—

అమెరికా నిపుణుల నివేదికపై ఇండియా ప్రభుత్వము తన అభిప్రాయమును ఈ వారాంతమున ప్రకటించునని పత్రికావిలేఖరుల సమావేశములో ఇండియా ప్రభుత్వ సమ్మేళన సభ్యులకు హోమి మోడీగారు చెప్పిరి. నివేదికను పరిశీలించి కొన్నిప్రశ్నలకు వారు తెలిపిన సమాధానము లీక్రింది విధంగా నున్నవి.

యుద్ధమంత్రివర్గ నిర్మాణ మసాధ్యము

అమెరికా సంయుక్తరాష్ట్రములలోవలె స్వతంత్రమగు అధికారవర్గమును ఇండియాలో స్థాపించుటకు వీలులేదు. సమ్మేళనశాఖ మండి ఉత్పత్తిశాఖను విడదీసినచో రెండు అధికారవర్గములు అధికారులు విడివిడియైపోయి పని చులకనగా సాగదు. ఒకశాఖయొక్క రెండు ప్రత్యేకఅంతర్భాగములుగా నుండినను ఈ ఇబ్బందితప్పదు. కనుక ఇప్పుడున్న పద్ధతియే సమంజసముగా నున్నది.

యుద్ధ మంత్రివర్గమును ఏర్పరచవలెననుసిఫార్సును అంతచులకనగా అమలుపరచుటకు వీలులేదు. ఈదేశముయొక్క రాజ్యాంగ విధానమునకును ఇతరదేశముల రాజ్యాంగ విధానములకు, గల భేదమును గమనించవలె. అచ్చటివలె యుద్ధమంత్రివర్గము లుండుట ఇచ్చట సాధ్యముకాకపోవచ్చును.

విపరీతమగు ఉత్పత్తికి గలఆటంకములు

బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రములలో కార్మికులు విద్యాగంధము గలవారు. అచ్చట కార్మిక యూనియనులు బాగా వృద్ధిపొంది వేరుపారియున్నవి. ఇండియాలో అట్లు లేవు. కాబట్టి అక్కడివలె కార్మిక యూనియనులద్వారా, ఒకచోటనున్న కార్మికులను ఇంకొక అవసరమైనచోటికి పనికి మార్చించుటకు వీలులేదు. ఇండియాలో ఒకచోటనున్న కార్మికులు అచ్చటనే ఉండిపోవుదురు. యుద్ధసామగ్రి తయారుచేయు ఒక ఫ్యాక్టరీ మరొకచోట పనిచేసిన ఎక్కువ ఉత్పత్తికి వీలుండునని తోచి ఇంకొకచోటికి మార్చిన, అక్కడి కార్మికులు అత్రోత్తచోటికి పోవుట కిష్టపడరు. కార్మికయూనియనులను కార్మికులను ఆ విధముగా ప్రోద్బలపరుపజాలవు. కాబట్టి బ్రిటను అమెరికా సం॥ రా॥లలోవలె యుద్ధసామగ్రి ఉత్పత్తిని విపరీతముగా ఒక్కసారిగా హెచ్చించుటకు వీలులేదు. విశేషమగు కార్మికజనసమూహము యుద్ధపరిశ్రమలలోనికి చొప్పించుట ఇండియాలో అతసులభ సాధ్యముకాదు.

సైన్యాభివృద్ధి

ఇండియా సైన్యమును హెచ్చించుటను గురించి నివేదికచేసిన సూచనను వీలైనంతవరకు ఇదివరకునుండి అమలులో పెట్టుచున్నాము. కాని సైనికుల సంఖ్యాధిక్యతికన్న ఉన్న సైనికులందరు సమర్థులై యుండవలెనను సిద్ధాంతమే యెక్కువ ఆచరణీయము.

"నివేదికలోని ముఖ్యమగు సూచనలన్నిటికి మీ రభ్యంతరములు చెప్పితిరి ఇండియా ప్రభుత్వంవారు నివేదికకు ప్రతికూలురని అనుకొనవచ్చునా" అని ఒక అమెరికను విలేఖరి అడిగెను.

"నేనట్లు చెప్పలేదు. నివేదికపై ఇండియా ప్రభుత్వము చేయు నిర్ణయములవల్ల ఇండియాలో యుద్ధసామగ్రి ఉత్పత్తి హెచ్చగలదు" అని మోడీగారు జవాబుచెప్పిరి.

విమానములు, నౌకలు బయటనుండి హెచ్చుగా దిగుమతి యగుచున్నవి గనుక వాటిని ఇండియాలో తయారుచేయవలసిన అవసరము లేదను విషయమున మోడీగారు నివేదికతో సంపూర్ణముగా ఏకీభవించిరి.

ప్రథమ గంజాం-కొరాపుట్టి ఆంధ్రమహాసభ

బరంపురంలో 1936లో క్రొత్త ఒరిస్సా రాష్ట్రస్థాపనయైనతరువాత గంజాం-కొరాపుట్టి జిల్లాల ఆంధ్రుల ప్రథమ మహాసభ యిదియే బరంపురంలో 14, 15-6-42. తేదీలలో (ఆది, సోమవారములు) జరుగును. శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు బి. ఇ. సభాధ్యక్షతన హింపనంగీకరించివారు. సర్ విజయానంద మహారాజ కుమార్ ఆఫ్ విజయనగరం సభా ప్రారంభోపన్యాసకులుగా ఆహ్వానింపబడిరి. అని ఆహ్వానసంఘం వారు ప్రకటించుచున్నారు.

త్రాగి ఆనందింపుడు

టోష్ టీ

ఇండియాలో శ్రేష్ఠమైన టీ

ఎ. టోష్ అండ్ సన్సు,

కలకత్తా అండ్ రంగూన్.

రెండేళ్లక్రిందట నీవు వచ్చేసరికి యెందుకపోయి పుల్లలా వున్నావా.—నీలానే నొక ఇల్లాలువచ్చి. నన్ను చూచి అయ్యో అని విచారించి. ఫలానిమందు వుచ్చుకోమన్నది. సరే.—యెన్ని త్రాగలేదుగనుక!—వాటిలో యిదొకటి అని చెప్పించాను. ఒకే సీసాతో గుణం అగుపడింది వదినా! ఆ మాయజబ్బు యేక్కడికిపోయిందో! నాకు యెప్పటి ఆరోగ్యమూ వచ్చింది. మా కోరికలూ ఫలించాయి.

స్త్రీల ఋతుదోషనివారణకు ఆరోగ్య రక్షణకు, సంతాన సఫలతకు

లోధ్ర

కేసరికుటీరం లిమిటెడ్, రాయపేట, మద్రాస్

బిడ్డ ఆనందంగా ఉండునట్లు చూడండి!

గ్రైప్ సిరప్

ఇవ్వండి.

ట్రేడ్ మార్కు

బిడ్డలకు ఉత్తమమయిన ఔషధము

ఆహార దోషములను, ఈడ్పు నొప్పులను, పండ్లు మొలచునప్పుడు కలుగు అనారోగ్యమును సరిపరచును.

బహు రుచికరము; మత్తు కలిగించదు; నిరపాయకరము, గుణము నిచ్చునది.

తయారుచేసినవారు:

గవర్నమెంటు ఇండస్ట్రియల్ అండ్ టెస్టింగ్ లేబొరేటరీ,

మల్లేశ్వరం, బెంగుళూరు.

మద్రాసు ప్రెసిడెన్సీకి సోల్ ఏజంట్లు:

బెస్టు అండ్ కో., లిమిటెడ్.

పోస్టుబాక్సు నెం. 63, మద్రాసు.

అత్యంత ఆరోగ్యమైన కేశముల సొంపు

మీ కేశములే మీకు అందము. కేశాలంకారములో అశ్రద్ధచేసిన మీకది లోటగును...నిడుపాటి దట్టమైన కురులుగల ఇతర బాలికలకు జాలి మీరు అసూయపడనక్కరలేదు...కామినియా మానె సీసా కొనడానికి అర్డరిచ్చి అదిచేయు మహత్తరమైన కార్యమును చూడుడు...అది గొప్ప ఆరోగ్యమయిన కేశాలంకారిణి. వెల సీసా ఒకటికి రూ. 1/- 3 సీసాలు రూ. 2-10-0.

వి. పి. ఛార్జీలు వేరు. 5 అణా చీటి పంపిన శాంపిలు పంపబడును.

ఓట్టో దిల్బహార్ (రిజిస్టర్డు)

ప్రపంచములో శ్రేష్ఠమైన సుగంధములలో నొకటి. ఈ ఎసెన్సుకై మీ సుగంధద్రవ్యముల దుకాణములో నడుగుడు. ఒక్కచుక్క మీచేతి దుమాలు పైనుంచి ఆహ్లాదకరమైన పరిమళమును దినములకొలది అనుభవింపుడు. నిజముగా అదొక కనికట్టు. సుగంధములలో ఇంద్రజాలము "ఓట్టో దిల్బహార్".

తేడే ఒక సీసా వాసనకు. డ్రాం ఒక్కటికి అణాలు 12, 1½ ఔన్సు సీసా రూ. 1-4-0, సెంటెడ్ కాగితములు ఒక్కటి అణాలు 10, వి. పి. ఖర్చులు వేరు. 2 అణాల చీట్లు పంపుచో శాంపిలు పంపబడును.

సోల్ ఏజంట్లు:—

ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ,

బొంబాయి 3.

ఈదగ్గు చాలాస్వల్ప మైనదండీ, డాక్టరుగారు!

కొద్ది దిగాకనుపించు దగ్గుగాని లేక పడిసెముగాని తుదకు ఎట్టిపుమాదస్థితికి తెచ్చునో నీవు చెప్పలేవు. అలస్యము చేయకవానికి సిరోలిన్ 'రోచ్' వాడుము.

సిరోలిన్ 'రోచ్'

పెద్దవారికి, పిల్లలకు గూడా సంభవించు శ్వాసకోశముల జబ్బులకు క్షేమకరమగు [illegible]

ప్రకటన

మా వద్ద రంగూను కమలములున్ను, చక్రసాన యెలుపు కమలములున్ను, సిద్ధముగా యున్నవి. ఉన్నటులుండి దళము ధర దినదినమునకు అధికమగుచుండుటవలన, కమలముల ధర హెచ్చైనది గాన ఆర్డర్లు అన్నియు మాకు తమ ఉత్తరములు వచ్చిన తోజున నుండు బజారు ధరల ప్రకారము సరుకులు V. P. మూలముగా పంపబడును.

ఎస్. జె. సుబ్రమణ్యం శెట్టి, నగలవర్తకులు తిరుచినాపల్లి.



Local Agents:—
THE GENERAL ELECTRIC Co. (INDIA) LTD.
MAGNET HOUSE, Mount Road, Madras.
& at Bangalore Coimbatore & Hyderabad.

654

స్టార్టు చేయుటకు & లైటుకు

చరిత్రార్హమైన నామములు

ఈ రెజిమెంటు (దళము) ప్రప్రథమము 1820 లో యేర్పరుపబడినది. ఆనాటినుంచీ యీ రెజిమెంటుకు సంబంధించిన అనేకదళములు ప్రత్యేక ప్రసిద్ధవంతమైనజీవితము గడపినవి. విదేశదండయాత్రలు సాగించడములో యీ రెజిమెంటుకు యెక్కువ అనుభవము వున్నది. ప్రస్తుతము యుద్ధమునకుముందు యీ రెజిమెంటు పెర్షియా, ఏడెన్, అబిసీనియా, అఫ్ఘనిస్థాన్, ఈజిప్టు, బర్మా, చీనా, తూర్పుఆఫ్రికాలలో పనిచేసినది. ఈ రెజిమెంటుకుచెందిన ఒకదళము 1914-18 మహాయుద్ధములో (1914-15 యైప్రెస్ సంఘటనకూడా చేర్చి)—ఇండియా సైనికచరిత్రలోనే ప్రత్యేకస్థానము వహించునన్ని—అధిక యుద్ధగౌరవములను పొందినది. విక్టోరియాక్రాస్ బహుమానమందగలిగిన ఆ ప్రథమ భారతీయుడు యీ రెజిమెంటునకు చెందినయతడే.

ఈ యుద్ధములో యీ రెజిమెంటు సుడాన్, ఇరిట్రియా, అబిసీనియా, మలయా, బర్మాప్రాంతములలో పనిచేసినది. కెరన్ యుద్ధములో యీ రెజిమెంటు తాబూకు ఒకదళము ప్రత్యేకప్రసిద్ధి ప్రదర్శించినది. రైల్వేమార్గముగుండా ప్రాకుతూపోయి, 2,500 అడుగులమెత్తు పర్వతపుచరియలో దొలచబడి చీకటిమయమైన రైలుసొరంగముగడచి, అతిసన్నముగావున్న మార్గముబట్టిపోయి ఆవలనున్న పర్వతములను పట్టుకొనుటకు ఆ దళము నియుక్తమైనది. భీషణఫిరంగులు కురిపించే అగ్నిగోళములు వాకప్రక్కవుంటూవుంటే యిరుకైన రైలుమార్గమునబడిపోయి "రైల్వే బొడిపెలు" అని పేరుబడ్డ ఆ కొండలమీద హోరెత్తించివేసినది. ఇక్కడ—తమ్ము యెదిరించడానికి సిద్ధమైయున్న ఇటలీదళము ముందుకురాగా, ఆ దళములోని వారినెందరినో బందీలుగాపట్టుకొని మిగతావారిని తరిమివేసినది. ఇంతేగాక బరెంటూ, అలెక్జిశాన్ యుద్ధరంగములలోకూడా యీ దళము మంచి సాహసము ప్రదర్శించినది. ఈ ప్రస్తుతయుద్ధములో యీ రెజిమెంటు యింతవరకూ 3 డి. యస్. ఓ; 1 ఐ. ఓ. యం; 6 ఐ. డి. యస్. యం. బిరుదముల బహూకరణమందినది.

విజయకదనములు :—

ఏడెన్	చీనా 1900	మెగిద్దూ
ఖైబర్	ఆఫ్ఘనిస్థాన్ 1919	పాలస్తీన్ 1918
ఖుయిబర్	మెస్సినెస్ 1914	కుట్-ఎల్-అమారా
కూస్—ఆబ్	ఆర్మెన్టియర్స్ 1914	1917
పెర్షియా	యైప్రెస్ 1914-15	బాగ్దాద్
ఢిల్లీ 1857	హెలువెట్టు	మెసపటోమియా
మధ్య ఇండియా	పెస్దూఎర్ట్ 1914	1916-18
అబిసీనియా	గివెంచీ 1914	పెర్షియా 1915-18
కాందహార్ 1880	నియూ ఛాపెల్లీ	వజిరిమోత్తరసరిహద్దు
ఆఫ్ఘనిస్థాన్ 1878-80	ఫ్రాన్సు, ఫ్లాండర్స్	కిలిమంజారో 1917
ఈజిప్టు 1882	1914-15	బిహోబిహో
టెల్-ఎల్-కెబీర్	సెంట్ జూలియన్	తూర్పుఆఫ్రికా
బర్మా 1885-87	ఈజిప్టు 1915	1915-18
బ్రిటిష్ ఆఫ్రికా		
1896-97-98		

"డన్‌లప్" వారు—వీరాధివీరులైన ఇండియా సైనికుల రవాణ విషయములో చేయగలుగుతూవున్న సహకారానికి గర్వపడుచున్నారు. శాంతి సమయంలో యెటులనో అటులనే యుద్ధసమయములోకూడా మార్చులేని అతి శ్రేష్ఠమైన డన్‌లప్‌టైర్ల తయారిక, వారి గర్వనీయ సాహసము.

DK.251.TG.



టోబ్రూకు యుద్ధము-మూడవదశ

ఏనిమిషమున నైనను ప్రారంభము కావచ్చును

ఉభయపక్షముల టాంకులు సిద్ధముగా నున్నవి

జర్మను టాంకునష్టములు భరింపశాలేదు

ముందు బీరహాకీమును పట్టుకొన గలిగినగాని జర్మను లేమియు చేయజాలరు

లండన్, జూను 6:—

టోబ్రూకుకొరకు జరుగు యుద్ధము గాలిదుమారమువల్ల కొన్నిగంటల నిలిచిపోయెను. ఆ వ్యవధిలో ఉభయపక్షములు యుద్ధసన్నద్ధమైనవనియు ఏ నిమిషమైనను యుద్ధము మరల ప్రారంభము కావచ్చుననియు రాయిటరు ప్రత్యేక విలేఖరి వ్రాయుచున్నాడు.

జర్మనులు విజయమందజాలరనుటకు ముఖ్యమైన కారణము కలదు. ఇంతవరకు ఇచ్చట జరిగిన యుద్ధములో వారికి చాలాటాంకులు నష్టమయ్యెను. అన్నిటాంకులను మరల వారు యుద్ధరంగమునకు తీసికొని రాగలుగలేదు.

కైరో, జూను 5:—

బీరహాకీముపై దాడివెడలు జర్మనుసేనయొక్క వెనుకభాగముపై బ్రిటిషు భారతీయ కాల్బలదళములు దాడిగావించి జర్మను సైనికులను నెట్టివేసెను.

కైరో, జూన్ 5:—

ఇప్పుడు మరల యుద్ధము చెలరేగుచో టోబ్రూకుయుద్ధములో మూడవదశ ప్రారంభమైనదని చెప్పవలసియుండును. బ్రిటిషువారి ప్రఖ్యాతమైన 8వ సైన్యమును, ఆఫ్రికా కార్ప్సు అను పేరుగల సుప్రసిద్ధ జర్మను సైన్యమును ఈ యుద్ధములో పాల్గొనును. ఇంతవరకు బ్రిటిషుఫిరంగినుండ్లవర్షమువల్ల జర్మను టాంకులు విశేషముగా నష్టమైనవి.

ఈ మూడిటిలో ఏదో ఒకటి ఇప్పుడు జరుగవచ్చును:—

(1) తాను ఆక్రమించిన 10 మైళ్లప్రదేశమున జర్మనులు స్థిరపడి బ్రిటిషుదాడులను నిలువరించుటకు ప్రయత్నించవచ్చును, తిరుగుదాడులుగూడ సలుపవచ్చును.

(2) లేదా, ఇచ్చట బ్రిటిషు బలముతో ఢాటి కోర్చుట అసంభవమని తలచి జర్మను సేన లీప్రదేశమును ఖాలీచేసి పడమరగా వెనుకకు వచ్చును.

(3) లేదా, బ్రిటిషువారు తమ కింతవరకు చేకూరిన విజయములను ఆధారముగా చేసికొని పురోగమనము సాగించవచ్చును.

బీరహాకీం పట్టుకొనిననే జర్మనులు ముందుకుపోగలరు

కైరో, జూన్ 5:—

రాయిటరు ప్రత్యేకవిలేఖరివృత్తాంతము:—"జర్మనుసేనలు పురోగమనము సాగించునా లేక తోక ముడతపెట్టి వెనుకకుపోవునా అన సంగతిని ఇంకను నిర్ణయించుటకు సాధ్యమగాలేదు. కాని బీరహాకీము బ్రిటిషువారి చేతిలో నున్నంతవరకు జర్మను సప్లయిలు ముందుకుసాగుటకు వీలుండదు. జర్మనుసేనలు ముందుకుపోవుటకును వీలుండదు. బీరహాకీముకు ఉత్తరముగానున్న జర్మను ఆక్రమిత మగు 10 మైళ్ల ప్రదేశమునుమీదుగా టాంకులు మొదలైన సప్లయిలు పోవచ్చును కాని ఎక్కువగా పోజాలవు. ఇంతవరకు జర్మనులకు నష్టమైనన్నిటాంకులు ఈమార్గముమీదుగా జర్మనుసేనలకు సప్లయికాలేదు. ఈ 10 మైళ్లప్రదేశమును చేరకముందే జర్మనుసప్లయిలను బ్రిటిషువారు రోటండీనుండి ఆటంకపరుచుగలిగియున్నారు. కాబట్టి బీరహాకీము పట్టుపడినసే గాని జర్మనుసప్లయిలు ముందుకు పోజాలవు. తాను పోయినంత దూరము సప్లయిలు వచ్చుచుండిన గాని జర్మనుసేనలు పురోగమనము సాగింపజాలవు.

బీరహాకీము పట్టుకొనుటకు జర్మను ప్రయత్నములు

లండను, జూన్ 5:—

బీరహాకీమును పట్టుకొనుటకే జర్మనులు మరల మరల ప్రయత్నము చేయుచున్నారని లండనులోని బ్రిటిషు ప్రభుత్వాధికారులు చెప్పిరి.

జర్మను సేనపై బ్రిటిషుదాడి

కైరో, జూన్ 5:—

బీరహాకీముపై దాడివెడలుచున్న జర్మను సేనయొక్క వెనుకభాగముపై బ్రిటిషు భారతీయ కాల్బల దళములు నిన్న దాడిగావించినట్లు బ్రిటిషు ప్రకటనలో కలదు. ఇచ్చట బ్రిటిషు బాంబరు విమానములు జర్మను సైపుబాంబు విమానములను నాశముచేయుచు జర్మను టాంకుల సమూహములను చీల్చి చెండాడుచు వీరవిహారము జరుపుచున్నవి.

బ్రిటిష్ సప్లై మార్గము సురక్షితము

బీరహాకీమును స్వతంత్ర ఫ్రెంచిసైన్యమును, కిట్టిహాక్ టాంహాక్ ఫైటరు విమానములను రక్షించుచున్నవి. ఇచ్చటికి తూర్పునుండి బ్రిటిషువారు ఆహారపదార్థములు మందుగుండ్లు మొదలగుసప్లయిలను అవలీలగా తెచ్చుకొనుచున్నారు. పడమటినుండి జర్మనులు సప్లయిలు తెచ్చుకొనుటకు గల ఆటంకములు బ్రిటిషువారికి లేవు. జర్మను సప్లయిమార్గమును బ్రిటిషువారాటంకపరచుటకు వీలున్నదిగాని తూర్పుననుండి వచ్చు బ్రిటిషు సప్లయిమార్గము జర్మనుల కందుబాటులో లేదు గనుక సంపూర్ణముగా నిరపాయముగా నున్నది. గత కొలది దినములలో బీరహాకీంవద్ద అనేక జర్మను స్టూకా డైవు బాంబరు విధానములు మండుచు నేలగూలినవి.

స్వతంత్ర ఫ్రెంచిసేనల పౌరుషము

బీరహాకీము రక్షణభారమును వహించుచున్న స్వతంత్ర ఫ్రెంచి సైన్యము కోనిగ్ గారి నాయకత్వమున అఖండ పౌరుషము కనబరచినది. బ్రిటిషు భారతీయ సైనికదళములు ఇచ్చటి జర్మనుసేనను వెనుక నుండి అటకాయించుటవల్ల స్వతంత్రఫ్రెంచి సేనలకు కొంచెము తెరిపికలిగినది. బ్రిటిషు విమానములు వేసిన బాంబులవల్ల నూరుమంది జర్మను సైనికులు మరణించిరి. కొన్ని జర్మను విమానములు నాశనమయ్యెను. బ్రిటిషు అమెరికను వైమానికులు బాంబులతోపాటు పిస్టలు గుండ్లనుగూడ ప్రయోగించిరి.

యుద్ధము ముగియలేదు అషిన్లెక్ గారు

ఆస్ట్రేలియను సేనానాయకు బ్లేమీగారు పంపిన తంతికి లిబియాలోని బ్రిటిషు సర్వసేనానాయకు ఆషిన్‌లెక్ గారు పంపిన ప్రత్యుత్తరము:—

"టోబ్రూకు కొరకు జరుగుచున్న యుద్ధమింకను ముగియలేదు. మా సేనలు వైరోత్సాహములతో నున్నవి."

అమెరికను టాంకులనిన జర్మనులభీతి

28 టన్నుల అమెరికను గ్రాంటు టాంకులు జర్మను టాంకుల మొత్తములను అవలీలగా తక్కివేయుచున్నవి. గ్రాంటు టాంకులలోగల 75 మిలిమిటర్ల ఫిరంగులతి భీషణముగా పనిచేయుచున్నవి. బ్రిటిషువారి టాంకు విధ్వంసక ఫిరంగులు వీటికి తోడగుచున్నవి. ఒక గ్రాంటు టాంకు 1200 గజముల దూరమునుండి గుండ్లు ప్రేల్చి మూడవ నంబరుగల ఒక జర్మను టాంకు నతల్లకిందుగా పడగొట్టెను. జర్మను టాంకుయొక్క ఉక్కు కవచము బద్దలయ్యెను.

రెండు గ్రాంటు టాంకులు నూరు జర్మను టాంకుల సమూహములో జొరబడి నాలుగింటిని పడగొట్టి దెబ్బ తినకుండ బయటికి వచ్చెను. జర్మనులు ఇటాలియనులు ఎన్ని టాంకులను కొనివచ్చినను ఈ గ్రాంటుటాంకులు జవాబియ్యగలవని ఒక బ్రిటిషు అధికారి చెప్పెను. ఒక మారు కి గ్రాంటు టాంకులు 50 జర్మను టాంకులను 50 మైళ్లదూరము వరకు తరుముకొనుచు పోయి వాటిలో నాలుగింటిని నాశనము చేసెను.

జర్మనుటాంకుల నష్టము

మొట్టమొదటిరోజునే మొత్తం 150 జర్మను ఇటాలియను టాంకులును, సైజు బ్రిడ్జిదగ్గర యుద్ధములో 340 జర్మను ఇటాలియను టాంకులను శిథిలమైనట్లు రాయిటరు విలేఖరి లెక్క తేల్చుచున్నాడు.

బ్రిటిష్ విమానదాడులు

బీరహాకీం టిమిమీ డెర్నాలపై బ్రిటిషు విమానములు నిన్న బాంబులువేసెను.

హిందూస్థాను స్కౌటులకు రూ. 3750

బి. ఎస్ అరండేలుగారు ఇట్లు వ్రాయుచున్నారు:—

మదరాసు ప్రభుత్వంవారు కష్టసమయంలో కూడ హిందూస్థాను స్కౌటుసంఘమునకు రు 3750/- గ్రాంటు యిచ్చిరి. జాతీయ సంస్థయెడల వారికిగల అభిమానం యిందువలన తెలియుచున్నది. సంఘానికి యింతకు విదురెట్లు డబ్బుకావలెను. కావున మునిసిపాలిటీలు, జిల్లాబోర్డులుకూడ చందాలిచ్చి ఉపయుక్తమగు యీ సంఘకార్యమును ప్రోత్సహింపగోరెదను.

మీ గుండెలోగల పైత్యమును ప్రకోపించుము

రసభస్మమును వాడ నవసరము లేదు. మీ పడక నుండి బలముతోను ఉత్సాహముతోను దుముకగలరు

ప్రతిదినము మీ లివరులో నుండి రెండు పింటుల పైత్యరసము ప్రేగులలోనికి ప్రవహించుచుండవలెను. ఈ పైత్యరసము ధారాళముగా ప్రవహింపనియెడల, మీరు తిన్న ఆహారము తీర్ణము కాదు. అది ప్రేగులోనే మిగిలిపోవును. అందువల్ల విరేచన బద్ధక మేర్పడును. దేహమంతయు విషమయమై నీరసము నిస్తత్తువ యేర్పడి ప్రపంచము దుర్భరముగా దోచును.

భేదిమందులు తాత్కాలిక సుఖమునే కలిగించును. ప్రేగులు కదిలినంత మాత్రమున అస్వస్థత తొలగిపోదు. ఈ రెండు పింటుల పైత్యరసము లివరులో నుండి ప్రేగులలోనికి ధారాళముగా ప్రవహించుటకు కార్టర్సు మాత్రలు ఉపకరించును. అందువల్ల మీకు మంచి చురుకుదనము కలుగును. ఇవి నిరపాయకరమైనవి. నెమ్మదిగా పనిచేయును. అయినను పైత్యరసప్రసారమునకు అద్భుతముగా పని చేయును. యెరుపు ప్యాకేజి మీద కార్టర్సు లిటిల్ లివర్ పిల్సు (Carter's Little Liver Pills) అను పేరు గమనించి కొనుడు. ఇతర నుండులను వాడవద్దు.

CARTER 37

కుష్టు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స. క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.



ఏవిషయంలోగాని నాయకత్వము సంపాదించుటగాని లేక నిలబెట్టుకొనుటగాని సులభముగాదు. బలవర్ధకౌషధములలో పండిత డి. గోపాలాచార్లవారి జీవామృతము నాయకత్వము వహించి యున్నది. జీవన అది పలుసంవత్సరముల పరిశోధనా ఫలితముగ తయారుచేయబడినది. శరీరము, సౌందర్యము, నరములు బలపర్చుటలోను, బలహీనత, జీవశక్తి తగ్గుట మొదలగువాటిని పోగొట్టుటలోను దానికి సాటిలేదు. అది శరీరమున కంతకు క్రొత్తజీవము నిచ్చును.

ఆయుర్వేదాశ్రమము

79, గోపతి నారాయణస్వామి చెట్టిరోడ్, త్యాగరాయనగర్, మద్రాసు.

అన్నిఫార్మసీలలోను, కిమిస్టులవద్దను దొరకును.

మహాఖిందార్థకలేహ్యం

అజీర్ణము పైత్యము వాంతులు మొదలగువాటిని హరించి జీర్ణశక్తినికలిగించును. 15తులడబ్బరు 1 వి. పి. రు 0-7-0 పి. ఆ. ఏ. అందు కంపెనీ, ఆయుర్వేదసమాజం, పెరిదేవి, నెల్లూరుజిల్లా.



నాగస్వర విద్వాన్ తిరువేంగాడు

పి. సుబ్రహ్మణ్య పిళ్లైగారి

క్రొత్త "హెచ్. ఎం. వి." రికార్డు { పల్లవి రాగమాలిక 2 భాగములు N. 8991

"హెచ్. ఎం. వి." గ్రామఫోన్ వ్యాపారులయొద్ద దొరకును.

చర్మముపై పుండ్లు మాయమగును!

పుండ్లను మాన్పుటలో కూటికూర ఆయింటుమెంటు (Cuticura Ointment) కఠిన పరీక్షల నెగ్గినది. చిరకాలమునుండి ఉన్నట్టి కాలి పుండును అది నివారించును. కూటికూర (Cuticura) పుండులో నున్న క్రిములను చంపి వాపును తగ్గించి క్రొత్త చర్మమును ఒసగుచున్నది.

చర్మవ్యాధులచే బాధ నొందువారు స్నానమునకు కూటికూర సబ్బు (Cuticura Soap) నే వాడవలసియున్నది.

గజ్జి, పుండ్లు, తీట, చమటగుల్ల, యెగ్జిమా, పురిపిటికాయలు, విషపూరితమగు గాయములు, కోతలు, యితర విధము లగు చర్మ వ్యాధులను నివారించుకొనుటకు కూటికూర ఆయింటుమెంటునే (Cuticura Ointment) ఉపయోగించుడు.

అందరు కెమిస్టులవద్దను, బజారులలోను దొరకును.

కూటికూర ఆయింటుమెంటు

స్త్రీలపాలిటి మృత్యుదేవత

కుసుమ వ్యాధి

"కుసుమవ్యాధి" స్త్రీల యౌవనమునకును, అందమునకును ఒక గొప్ప శత్రువు. ఈ వ్యాధిచే వారి జీవితము భగ్నమగును.

ఈ వ్యాధిని పూర్తిగా పోగొట్టుటకు "కుందన్" అను ఔషధమును అక్సిరి దవఖానా (స్త్రీశాఖ, కాలన్ మహాల్ ఢిల్లీ) వారు కనిపెట్టిరి. ఈ మందును ఉపయోగించి వేలకొలది స్త్రీలు సదరు వ్యాధినుండి విముక్తిచెంది, సౌందర్యము యౌవనము, సుఖమును పొందుచున్నారు.

ఒక సీసా వెల రూ. 3—8—0 తపాలచార్జీ 0—8—0

AKSIRI DAWAKHANA,
(Ladies Dept.) Kalan mahal, (A. P. M.) P. B. 41, Delhi.

Printed & Published by S. Sambhu Prasad at the AndhraPatrika Press, 7 Thambu Chetty Street Madras